గిరిజన ప్రాంతాల్లో,కుగ్రామాల్లో అమ్ముతున్న టీ, కాఫీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ టీ పొడులను వాడితే దానివల్ల తొలిదశలో అజీర్ణ సమస్యతో ప్రారంభమై క్రమంగా అల్సర్‌గా మారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని డాక్టర్లే చెబుతున్నారు.ఇక ప్రజలు నిత్యం వాడే కారం,పసుపు, నూనెల్లో కల్తీ కన్పించకుండాపోతున్నది. కారంపొడిలో రంపంపొట్టు, కందిపొట్టుపొడి కలుపుతున్నారు. బియ్యంలో ఏకంగా తూకంకోసం తెల్లరాళ్లను కలుపుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక పాలల్లో కల్తీ అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నది. డి మాండ్‌కు వినియోగానికి తేడా దాదాపు ముప్పైశాతంగా ఉన్నట్లు అధికార అంచనా ఉంది. హైదరాబాద్ నగరంలో తీసుకున్నా ఇంచుమించు అదే వ్యత్యాసం కన్పిస్తున్నది.ఈ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు కల్తీపాలు తయారుచేసి అమ్ముకుంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తైతే భారీఎత్తును కల్తీమందులు వినియోగంలోకి వస్తున్నాయి. ఇటీవల కాలంలో ఈ కల్తీ మందుల వ్యాపారం పెరిగిపోయింది.రోగులకు తెలిసే అవకాశం లేదు కనుక ఇష్టానుసారంగా చేస్తున్నారు. ప్రాణభిక్షపెట్టేమందులు అటూ,ఇటూ అయినా ప్రాణాలు కబళిస్తాయి. ఈ విషయం తెలియంది కాదు. అయినా వీటి విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకొని కల్తీ మందులను ఏరివేసి,అందుకు బాధ్యులైనవారిని కటకటల్లోకి పంపలేకపోతున్నారు. డాక్టర్లు రాసిచ్చిన మందులు కొనుక్కొని ఆరోగ్యం కాస్త కుదుటపడుతుందని వేసుకునే మందులు నకిలీవైతే పరిస్థితి ఏమిటి? ఉన్న జబ్బులు నయంకాకపోగా లేనిపోని కొత్త వ్యాధులు తగులుకుంటాయి.మొన్న ఆ మధ్య ఉత్తరాఖండ్‌నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇరవైఆరు లక్షల రూపాయల విలువ చేసే నకిలీ ఔషధాలు అధికారులు పట్టుకున్నారు. కొన్నిప్రముఖకంపెనీల ఉత్పత్తులు, నకిలీ యాంటిబైటిక్స్ రూపంలో మార్కెట్లోకి ప్రవేశించే విషయాన్ని ఔషధ నియంత్రణ విభాగం గుర్తించింది. అలాగే గతయేడాది డిసెంబరులో తెలంగాణ ఖమ్మంజిల్లాలో సుమారు ఐదుకోట్ల రూపాయలకుపైగా విలువైన నకిలీ మందులు దొరికాయి.హైదరాబాద్ యంత్రాంగం నిర్వహించిన సోదాల్లో ఇలాంటి మందులు పట్టుబడుతూనే ఉన్నాయి.తమిళనాడు, కర్ణాటక,పశ్చిమబెంగాల్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్‌లతోపాటు అనేక రాష్ట్రాల్లో ఈ నకిలీ మందుల వ్యాపారం జాడలు కన్పిస్తూనే ఉన్నాయి. అంతెందుకు సాక్షాత్తు దేశరాజధాని ఢిల్లీలోనాణ్యతలేని ఔషధాలను సరఫరా చేసినట్టు పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. దానిపై స్పందించిన ఢిల్లీలెఫ్టినెంట్ గవర్నర్ సిబిఐ దర్యాప్తుకు సిఫారసు చేశారు.రక్తపోటు,షుగర్,కొలెస్ట్రాల్ థైరాడ్, నిమోనియా నుంచి కేన్సర్, గుండె జబ్బుల వరకు అసలు మందులకు అచ్చుగుద్దినట్టుగా తయారు చేస్తున్నారు ఈ నకిలీ వ్యాపారులు. ప్రపంచవ్యాప్తంగా చెలామణి అవుతున్న కల్తీ ఔషధాల్లో మూడోవంతు భారత్‌తో సంబంధం ఉన్నట్లు కొన్ని అధ్యయనాలు అభిప్రాయపడుతున్నాయి.ఇక మద్యంవిషయం ప్రస్తావిస్తే అదొక ప్రత్యేక సామ్రాజ్యం.అధికారికంగా సారానిషేధం అమలులో ఉన్న నాటుసారా ఏరులైపారుతున్నది. నిషేధించిన బీహార్ లాంటి రాష్ట్రాల్లో కూడా కల్తీసారా తాగి పదుల సంఖ్యలో పరలోకానికి పయనం కట్టినవారెందరో ఉన్నారు. ఆదాయం కోసం చీప్ లిక్కర్ ప్రవేశపెట్టి ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. కల్తీ కల్లుగురించి వేరేచెప్పక్కర్లేదు. మత్తుకోసం కొన్ని ప్రాంతాల్లో ఇందులో కలిపే క్లోరల్ హైడ్రేడ్ బస్తాలను ఇతర రాష్ట్రాలనుంచి రవాణా అవుతున్న విషయం ఎన్నోసార్లు బయటపడింది. ఈకల్తీ కల్లుకు ఎంతో మంది నిరుపేదలు బలవుతున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి అధికారులకు తెలియంది కాదు. కల్తీకల్లు,లిక్కర్ తాగుతున్న పేదవర్గాల ద్వారా కోట్లకు కోట్లు పెరుగుతున్న ఆదాయాన్ని తమ ఖజానాలో నింపుకుంటున్న ప్రభుత్వం దాని వెనుక ఎన్ని కోట్ల కుటుంబాల కన్నీళ్లు ప్రవహిస్తున్నాయో, ఎందరి పేదల రక్త మాంసాలు ద్రవంగా మారి ఏరులైపారుతున్నదో ఆలోచించే పరిస్థితుల్లో లేదు. ఇటీవలకాలంలో అభం,శుభం తెలియని చిన్నారులు ఇష్టపడే చాక్లెట్లు, బిస్కెట్లు లాంటి తినుబండారాల్లో రకరకాల రంగులు, రసాయనిక పదార్థాలు కలిపి వారి అనారోగ్యానికి కారకులవుతున్నారు. ఈకల్తీయో, నాసిరకం సరుకులో ప్రధానంగా ప్రభుత్వహాస్టళ్లలోని విద్యార్థులను అతలాకుతలం చేస్తున్నాయి.ఈకల్తీని నిరోధించడంలో ఈపార్టీ, ఆపార్టీ అనికాదు.రాజకీయ నాయకులు విఫలమవుతున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. ఇందుకు కారణాలు కూడా అందరికి తెలిసినవే. కల్తీని నిరోధించేందుకు కొన్నిసంస్థలు, మరికొందరు వ్యక్తులు కూడా గతంలో ప్రయత్నాలు చేశారు. కానీ అవేమీ నిరోధించలేకపోతున్నాయి. దీనిపై యుద్ధంచేయాలంటే అంతతేలికైన పనికాదు.ఇందుకు ఎంతో ఆత్మవిశ్వాసం,గుండెనిబ్బర, చిత్తశుద్ధికావాలి. ఒత్తిడులను తట్టుకునే ఓర్పు, బెదిరింపులను లెక్కపెట్టని సాహసం ఉండాలి. వీటన్నింటిని మించి అనుకున్న ధ్యేయంపట్ల అంకితభావం, నిజాయితీ ఉండాలి. అలాంటి వారు కలిసికట్టుగా ముందుకువస్తే తప్ప ఈకల్తీని అరికట్టడం సాధ్యంకాదు. •

# భద్రతా మండలిలో భారత్ ఆశలు చిగురించేనా!

**కనుమ ఎల్లారెడ్డి**

అందరూ ఊహించినట్లుగానే డోనాల్డ్ ట్రంప్ గెలుపు. ఎవరిని నొప్పించక ఇక సంస్కరణల బాటలోఅమెరికా సాగితే మంచిదే. మొత్తం విశ్వం అంతా అమెరికా నూతన అధ్యక్షుని వైపే దృష్టి మరలింది. ఏ నిర్ణయాలు తీసుకుంటారో ఏ వర్గానికి ఆశించిన ఫలితాలుంటాయోనని ఉత్కంఠ మొదలైంది.ముందు ట్రంప్ చేయవలసినది రష్యా,ఉక్రెయిన్ దేశాలు శాంతిబాట పట్టాలని, పశ్చిమ ఆసియాలో ఘర్షణలు ఆగిపోవాలని నిర్ణయించుకోవడం. శాంతికి ప్రాముఖ్యం ఇచ్చే భారత్‌తో చేతులు కలుపవచ్చు. లేకపోతే ఒంటరిగానే సయోధ్య నేరపవచ్చు. అయితే ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇవ్వకుండా, మైత్రి కోసం చర్చలు ప్రారంభించవచ్చు. తాను అధ్యక్షుని అయితే యుద్ధం ఆపుతాననే మాట నిజం చేసుకోవాలి.ఇది ఇలాఉంటే ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిలో భారత్‌కు స్థానం కల్పించాలి. ట్రంప్ గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భద్రతా మండలి విస్తరణ చేపట్ట లేదు. ప్రతిపాదనలు కూడా మృగ్యం. ఈసారి ఖచ్చితంగా భద్రతా మండలిలో భారత్‌కు స్థానం ఉంటుందని, భద్రతా మండలి విస్తరణ జరుగుతుందని పలువురి ఊహాగానాలు షికారు చేస్తున్నాయి. ఎందుకంటే విస్తరణ అనేది ఓ ప్రక్రియ. అది అమెరికాకే సాధ్యం. అగ్రరాజ్యం భారత్‌కు మద్దతు పలికితే ఇక ఏ దేశాలు కిమ్మనవు. చైనా ఒకింత అయిష్టత వెలిబుచ్చినా నచ్చజెప్పే శక్తి అమెరికాకు ఉంది. అయితే అది అంత తేలిక కాదు. మొత్తం ఆసియా ఖండంలో మా ప్రాబల్యం ఉండాలి అనే దుగ్ధ చైనాకు ఉంది. అందుకనే నూతన అధ్యక్షుడుగా ట్రంప్ కఠిన నిర్ణయం తీసుకోవాలి. ఒక్క చైనా వ్యతిరేకిస్తే చైనానే ఏకాకి చేసేలా నిర్ణయం ఉండాలి. భారత్ చేరిక దాదాపు శాశ్వత సభ్య దేశాలకు ఇష్టమే. చైనాతోనే భారత్ చేరిక ఆలస్యమవుతోంది.భారత్



చేరకుండా ఏ దేశానికైనా శాశ్వత సభ్యత్వం కల్పిస్తే మాత్రం మొత్తం మండలికే విలువ ఉండదు. మేము వస్తే భారత్‌కు అండగా ఉంటాం అన్నప్పుడే చైనా తత్తరపాటుకు గురైంది. పైకి ఏమి అనకుండా అమెరికాతో మా బంధం ఎప్పుడు దృఢమే అనే తీరులో ఉంది. అమెరికా తలచుకుంటే భారత్ చేరిక సాధ్యమే. ఈ వ్యవహారం రాజకీయాలకు అతీతంగా జరగాలి. భారత్ చేరికను చైనా హుందాగా ఆహ్వానించాలి. ముందుగా శాశ్వత సభ్యదేశాలు సమావేశం కావాలి. మారుతున్న కాలానికి ఆయా దేశాలలో కూడా మార్పులు రావాలి. ఇదంతా ట్రంప్ హయాంలోనే జరగాలి. 2025, జనవరి 20వ తేదీ అధ్యక్షుడిగా పగ్గాలు చేపడుతున్న ట్రంప్‌కు భద్రతా మండలి విస్తరణ ఓ సవాలు వంటిది.భారత్ కూడా చేరాలి అని తొందరపడటం లేదు. ఐదు దేశాలు ఒక అంగీకారంతో ముందుకు రావాలి అనే ఆలోచనతో ఉంది. ఏ దేశం అయిష్టత చూపినా భారత్ ముందుకు రాదు. దేశాలు సమన్వయంతో ఉండాలి కాని, ఇష్టం లేని సంస్థలో మేము చేరం అనే దృఢసంకల్పం భారత్ ది. భారత్ మండలిలో చేరాలి అనే ఆశ ఇప్పటికాదు. ఎప్పటి నుంచో వినిపిస్తోంది. అన్ని హంగులు, ఉండి, ఆర్థిక శక్తిగా బలోపేతం అవుతున్న భారత్‌ను అన్ని దేశాలు గుర్తించాయి. పొరుగున ఉన్నపాక్, భారత్ అంటేనే మండిపడే స్థాయి. రెండు దేశాల మధ్య నేతలు మారినా తగ్గని ఉద్రిక్తత. కేవలం రాజకీయ వైరం, సమస్యలు పరిష్కారం కాకపోవడమే ఇందుకు కారణం. అందుకనే రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్ కూడా అటు భారత్‌లో కాని ఇటు పాక్‌లో కాని జరగటం లేదు. తటస్థ వేదికలో జరుగుతున్నాయి. అదేమోకాని రెండు దేశాలు తలపడితే మాత్రం యుద్ధం జరిగినట్లే ఉంటుంది.మోదీ, ట్రంప్ మంచి మిత్రులు. వీరి బంధం పాక్‌కు గిట్టనట్లుగా ఉంది. అందుకనే భారత్‌ను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తుంది. కాని అవి ఏ ఫలితం ఇవ్వవు. ఏదిఏమైనా మండలిలో భారత్ చేరిక ట్రంప్ పైనే ఆధారపడింది. •

# ప్రజావాక్కు



## ఆస్పత్రుల్లో కొరవడిన శుచిశుభ్రత

ప్రభుత్వ ఆసుపత్రిలో శుచి శుభ్రతలు కొరవడినప్పుడు ఎన్నిసార్లు వేలెత్తిచూపినా,సంబంధించిన అధికారులను మందలించినాపరిస్థితిలో మార్పుమాత్రం రావడం లేదు. ఉస్మానియా ఆసుపత్రిలో పందికొక్కులుపడకల చుట్టూ వీరవిహారాన్ని చేస్తున్న ఫోటోలు పేపర్లలో వచ్చాయి. ఆరోగ్య పరిరక్షణ కేంద్రాలలో అనారోగ్య వాతావారణం ఇంత దారుణంగా ఉందంటే బీద, బిక్కి రోగులు ఎక్కడికి వెళ్ళాలి?ప్రభుత్వ ఆసుపత్రులలో విపరీతమైన రద్దీ ఉంటుంది.మందులుండవు, బయట కొనక్కోమంటారు. ప్రయివేటు హాస్పిటళ్లలో రాజభోగాలున్నావైద్యం అత్యంత ఖరీదుతో కూడినది.తెల్లకార్డులున్న వారుకూడా ఆపరేషన్లసమయంలో అదనంగా వేలు, లక్షలుఅప్పో సొప్పో చేయాల్సి వస్తోంది.ఏదైనావైద్యంఅందనిద్రాక్షే అవుతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## పాత పద్ధతులే మేలు

ప్రైవేట్, కార్పొరేట్ టీచర్ల కంటే ప్రతిభ ఎక్కువ నైపుణ్యాలున్న ప్రభుత్వ పాఠశాలటీచర్లు తెలుగు మీడియం ప్రోత్సహించడం దురదృష్టకరం. ప్రపంచం ఎలాపరుగులు పెడితే మనం అలా పరుగులు పెట్టాల్సిందే. ఆ రోజుల్లో కూడా స్కూల్ అవర్స్ అయిపోయిన తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల ఇల్లలోనే ఉండేవారు. ప్రైవేట్ చెప్పడానికి టీచర్లు గ్రామాల్లో ఉండేవారు. విద్యార్థినీ విద్యార్థులు రాత్రి పడుకోవడానికి మాత్రమే గ్రామాల్లో ఇళ్లకు చేరుకునేవారు. ప్రతి సబ్జెక్టు వంద మార్కులకు ఉండాలి. పాస్ మార్క్ కనీసం నలభై శాతం కావాలి. చూసి రాత విధానాలను ప్రోత్సహించకూడదు.లాంగ్వేజ్‌లకు సంబంధించి మూడు లాంగ్వేజ్‌లు కూడా పాత పద్ధతిలో కాంప్రహెన్షన్, కాంపొజిషన్‌తో పాటు బైహార్ట్ చేసేటటువంటివి ఉండాలి.

-వి. భాస్కర్ రావు, నల్గొండ

## యువతలో పెరుగుతున్న మానసిక సమస్యలు

నేటి ఉరుకులపరుగుల జీవితం,ఆధునిక జీవనశైలి, యువత జీవితాల్లో మానసిక ఒత్తిడిని వేగంగా పెంచుతోంది. టీనేజర్లు, యువకులు ఒత్తిడినిఎక్కువగా అనుభవిస్తున్నట్లు వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో మానసిక ఒత్తిడి కనిపించడం ఆందోళనకరంగా మారింది.దీనికి ప్రధాన కారణం ఒత్తిడి. ఈఒత్తిడికి గురవుతున్నారని వైద్యనిపుణులు చెబుతున్నారు.

-పి.రాజు, శ్రీకాకుళం

## ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

దేశంలో ఉన్న అన్ని రవాణా వ్యవస్థల్లో రైల్వే రవాణా సగటు భారతీయునికి తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం కలిగిన వ్యవస్థగా ఉండేది. ఇటీవల జరుగుతున్న తరచూ ప్రమాదాల వల్ల అమలు చేస్తున్న అసాధారణ నిర్ణయాల వలన రైల్వేల పట్ల నిర్లిప్తత వ్యక్తం అవుతున్నది. గతంలో జరిగిన 200 రైల్వే ప్రమాదాల్లో దాదాపు 350మంది మరణించినట్లు, 970 మంది ప్రమాదాల బారిన పడినట్లు తెలుస్తున్నది. 2020 సంవత్సరంలో కవాచ్ ప్రవేశపెట్టిన తర్వాత కూడా దాదాపు 200ప్రమాదాలు జరిగాయి.రక్షణభద్రత బదులుగా ఆధునికమైన నవీకరణ ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పన సురక్షిత ప్రయాణం బదులుగా కోట్ల ఖర్చుతో సామాన్య ప్రయాణికునికి ఉపయోగపడని వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతూ జబ్బలు చరుచుకుంటున్నారు. ప్రధానమంత్రి కలల స్వప్నమైన బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం లక్షల కోట్లు వెచ్చిస్తున్నారు. సాధారణ ప్యాసింజర్ రైళ్ల జనరల్ బోగీలను పెంచడం పెంచిన ఛార్జీలను తగ్గించడం ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపులను ఏర్పాటు చేయాలి.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

## తల్లిదండ్రులు ఆలోచించాలి

యూ ట్యూబ్‌లు ఇన్‌స్టాగ్రామ్‌లు మనుషులనెలా ప్రభావితం చేస్తున్నాయో చెప్పడంలో మంచికన్నా చెడుఎక్కువ అనే మాట వినిపించడం చూస్తున్నాం. కుటుంబాల వీడియోలు కూడా ఎంతో అసభ్య పదజాలాలతో చెత్త డైలాగ్స్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టేస్తున్నారు. ఆడపాదడపా ఏవో కొన్ని తప్పా. పెద్దలే ఇటువంటి ఇన్‌స్టాలు పెట్టేసి ఆనందం పొందుతుంటే ఇక యవ్వనంలో అడుగిడిన యువకులు, విద్యార్థుల మానసిక అల్లకల్లోలం ఎంతటి శారీరక మానసిక దౌర్బల్యానికి దారితీస్తుందో సంఘం ఊహిస్తోందా. ఇటువంటి వాటిని మీడియాలో రానివ్వకుండా ఒక స్పెషల్ సెల్ ఏర్పాటు చేసి సెన్సార్ చేసే కట్టుదిట్టాలు రావాలి. తల్లిదండ్రుల్లారా ఆలోచించండి.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

## కార్యాచరణ చేపట్టాలి

ప్రపంచంలో అత్యధిక పేదలు ఉన్న అయిదు దేశాలలో భారత్ ఒకటని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది.ఇకనైనా నాయకులు గొప్పలు చెప్పుకోవడం మాని వాస్తవాలు గుర్తించి పేదరిక నిర్మూలనకు సత్వర కార్యాచరణ చేపట్టాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మనవి

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అభివృద్ధిలో ప్రసార వ్యవస్థల కృషి

**ఆర్. కిష్టయ్య**

ప్రసార భారతి అనేది భారతదేశ అతిపెద్ద ప్రసార సంస్థ. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. ఇది పార్లమెంటు ద్వారా ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన స్వయం ప్రతిపత్తి సంస్థ. దూరదర్శన్, టెలివిజన్ నెట్వర్క్, ఆల్ ఇండియా రేడియోలను కలిగి ఉంటుంది. బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది. 1927 జూలై 23న బొంబాయి స్టేషన్, కోలకత్తా స్టేషన్ 1927. ఆగస్టు 26న ప్రారంభమైనాయి.1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్‌ను ప్రారంభించింది.1936 జూన్ 8న ఆల్ ఇండియా రేడియోగా మారింది. ఆకాశవాణి ప్రపంచంలోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. దీని ప్రధాన కార్యాలయం కొత్త ఢిల్లీలోని పార్లమెంటు వీధిలో భారత పార్లమెంటు ప్రక్కనే ఉన్న ఆకాశవాణి భవన్‌లో ఉంది. ఆలిండియా రేడియో ప్రభుత్వ అధికారిక రేడియో ప్రసార సంస్థ. ఇది భారత ప్రభుత్వ సమాచార యంత్రాంగం ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి విభాగం. దూరదర్శన్ కూడా ప్రసార భారతిలో భాగమే. ప్రసార భారతి చట్టంను పార్ల మెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాత 1990 సెప్టెంబర్ 12 న భారత రాష్ట్రపతి అంగీకారం పొందింది. ఇది చివరకు నవంబర్ 1997 లో అమలు చేయబడింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ ఆధీనంలో 1997 నవంబరు 23న స్థాపించబడింది. ప్రసార భారతి చట్టం,1990లో పేర్కొన బడిన ప్రసార భారతి కార్పొరేషన్ సంబంధిత ప్రధాన లక్ష్యాలు. దేశ ఐక్యతను, సమగ్రతను, రాజ్యాంగం ప్రసాదించిన విలువలను నిలబెట్టడం. జాతీయ లేదా అంతర్జాతీయ ప్రజాప్రయోజనాలకు సంబంధించిన అన్ని విషయాలపై స్వేచ్ఛగా, నిజాయితీగా నిష్పక్షపాతంగా తెలియ జేయడానికి పౌరుడి హక్కును పరిరక్షించడం, దానిసొంత అభిప్రాయాన్ని లేదా భావజాలాన్ని సమర్థించకుండా విరుద్ధమైన అభిప్రాయాలతో సహా సర




సమైన సమతుల్య సమాచారాన్ని అందించడం. జాతీయ సమైక్యతను ప్రోత్సహించడానికి, అక్షరాస్యత, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో విద్య వ్యాప్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం. మహిళల సమస్యలపై అవగాహన కల్పించడం, సమాజంలోని పిల్లలు, వృద్ధులు ఇతర బలహీనవర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం. విభిన్న సంస్కృతులు,క్రీడలు ఆటలు యువత వ్యవహారాలకు తగిన కవరేజీని అందించడం. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం, శ్రామిక వర్గాలు, మైనారిటీలు గిరిజన వర్గాల హక్కులను పరిరక్షించడం. పరిశోధనను ప్రోత్సహించడానికి పసార సాంకేతికతలో బ్రాడ్కాస్టింగ్ ఫ్యాకల్టీలను అభివృద్ధిని విస్తరించడం లక్ష్యాలుగా ప్రసార భారతి స్థాపన జరిగింది. భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ ఆధ్వర్యములో స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రసార భారతి చట్టంద్వారా, అన్నిఆస్తులు,అప్పులు, బాధ్యతలు, చెల్లించాల్సిన డబ్బుచెల్లింపులు, అలాగే ఆకాశవాణి, దూరదర్శన్‌లు అన్ని చట్టపరమైన చర్యలు ప్రసార భారతికి భారత ప్రభుత్వ సమాచార, ప్రసార యంత్రాంగ అనువర్తింప జేసింది. భారతదేశానికి స్వాతంత్రం వచ్చేసరికి 6 ఆకాశవాణి కేంద్రాలు (కలకత్తా,ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, లక్నో, తిరుచిరాపల్లి)మాత్రమే ఉన్నాయి.ఇప్పుడు 215 ఆకాశవాణి కేంద్రాలు 337ప్రసార కేంద్రాలతో99.13 శాతం ప్రజలకు ప్రస్తుతం సమాచారాన్ని, విజ్ఞానాన్ని, వినోదాన్ని అందిస్తున్నాయి. దూరదర్శన్ ఇండియా, దూరదర్శన్ అంతర్జాతీయ ఛానెల్ డిడి ఇండియా 37దేశాలలో అందుబాటులో ఉంది. ఇది ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్‌లోని హాట్సార్, ఐటివి ప్లాట్ఫారమ్లలో కూడా అందుబాటులో ఉంది. న్యూస్ ఆన్‌ఎయిర్ యాప్, యాప్2 మిలియన్ కంటే ఎక్కువ డౌన్లోడ్లను కలిగి ఉంది.ఇది 270 ఎక్కువ రేడియో,టీవీప్రత్యక్ష ప్రసారాలను అందిస్తుంది. డిడి ఫ్రీ డిష్ దేశంలోనే అతిపెద్ద డిటిహెచ్ ఆపరేటర్ 40 మిలియన్లకు పైగా గృహాలకు చేరువైంది. ప్లాట్ఫారమ్లో 50ప్లస్ అంకితమైన విద్యా ఛానెళ్లతో సహా 116టివి ఛానెళ్లు ఉన్నాయి. 2020 21లో రూ.700 కోట్లకుపైగా ఆదాయాన్ని ఆర్జించింది. ప్రసార భారతి న్యూస్ సర్వీసెస్ టెలిగ్రామ్ ఛానెల్,ట్విట్టర్ హ్యాండిల్ ద్వారాప్రసార భారతి డిజిటల్ న్యూస్ వింగ్గా స్థిరపడింది. దీని ట్విట్టర్ హ్యాండిల్కు వంద కెప్లస్ అనుచరులున్నాయి. టెలిగ్రామ్ ఛానెల్కు 15కె ప్లస్ వినియోగదారులున్నారు. ఆల్‌ఇండియా రేడియో సేవలు దేశవ్యాప్తంగా 420 స్టేషన్లను కలిగి, దేశ విస్తీర్ణంలో దాదాపు 92శాతం మొత్తం జనాభాలో 99.19 శాతానికి చేరుకుంటున్నది. 23భాషలలో, 179 మాండలికాలలో ప్రసారాలు జరుగుతున్నాయి. •

08ATP27_08ATP27.qxd 23-11-2024 AM 12:02 Page 1



## పూలనాగరాజును అభినందించిన మాజీ ఎమ్మెల్యే



పూలనాగరాజును అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

గుంతకల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త

ఏపిఎస్ఆర్టీసి రీజినల్ బోర్డు రాయలసీమజోనల్ చైర్మన్‌గా ఎన్నికైన పూల నాగరాజుకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు. అనంతపురంలో జరిగిన పూల నాగరాజు ప్రమాణస్వీకారోత్స వానికి మాజీ ఎమ్మెల్యే పార్టీ నాయకులతో కలిసి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షులు కేశప్ప, గుత్తి మండల మాజీ ఎంపిపి వీరభద్రయ్య, నాయకులు రవిశంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి -డిఎల్‌డిఒ విజయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌డిఒ విజయలక్ష్మి

గుంతకల్లు, నవంబర్ 22 పభాతవార్త

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని డివిజన్ స్థాయి అభివృద్ధి అధికారి విజయలక్ష్మి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గృహ నిర్మాణశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, వార్డు అమినిటీస్, అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో లబ్దిదారులకు అవగాహన కల్పించి రోజు వారి లక్ష్యాలను సాధించాలని కోరారు. అలాగే ఎంపిడిఒ, మున్సిపల్ కమీషనర్‌లు లబ్దిదారులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గృహాలు నిర్మంచుకునేవారికి ఆర్థిక ఇబ్బందులు వుంటే వెలుగు, మెప్మా శాఖల అధికారులతో కలిసి 35 వేల రూపాయలు ఇప్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్‌డివిజన్ డిప్యూటి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ షాషావలి, యాడికి ఎంపిడిఒ వీరాజు, అసిస్టెంట్ ఇంజనీర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టెక్వాండోలో గుత్తి విద్యార్థుల ప్రతిభ

గుత్తి, నవంబర్ 22 ప్రభాతవార్త



విద్యార్థులు పతకాలు సాధించిన దృశ్యం

జాతీయస్థాయిలో నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా ఛాంపియన్ షిప్‌లో గుత్తికి చెందిన సాయిస్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు తమ ప్రతిభను జాతీయస్థాయిలో కనబరి చారు. కేంద్ర యువజన విభాగం స్పోర్ట్స్ అథారిటీ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 21న కర్ణాటకలోని ధార్వాడ్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడి ఈ పోటీలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ పోటీల్లో కృష్ణకీర్తన, సానియాలు కాంస్య పతకాలు సాధించారు. వీరిని అకాడమీ డైరెక్టర్ సాయి, అధ్యక్షులు రసల్‌కిరణ్, డాక్టర్ శాంతిప్రియ, తదితరులు అభినందించారు.

## ప్రభుత్వ ఉర్దూ కళాశాలను ప్రారంభించాలి

### -మున్సిపల్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

గుంతకల్లు, నవంబర్ 22 పభాతవార్త



మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పట్టణంలోని ఉర్దూ జూనియర్ కళాశాల, బాలికల హాస్టల్‌ను ప్రారంభించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు ముసలిరెడ్డి గారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ కళాశాలను నిర్మించి 9 ఏళ్ల గడిచినా ప్రభుత్వం ఇంత వరకు సిబ్బందిని నియమించలేదన్నారు. దీంతో కళాశాల మందుబాబులు, అసాంఘికకార్యకలాపాలకు నిలయంగా మారిందన్నారు. కొంత మంది కళాశాల ఆవరణలోని స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి కళాశాలను ప్రారంభించి తగిన సిబ్బందిని నియమించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహమ్మద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఫిరోజ్‌ఖాన్, గుల్ఫర్‌రోష్ జిలాన్, ఖాదర్‌వలి, నాయకులు రామిరెడ్డి, పుల్లయ్య, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓ పాజిటీవ్ ప్లేట్లెట్ల దానం చేసిన రిటైర్డ్ అధికారి

గుంతకల్లు, నవంబర్ 22 పభాతవార్త



ప్లేట్లెస్ దానం చేస్తున్న మారుతిహరిప్రసాద్

పట్టణంలోని ఆర్‌పి గుప్తా ఆసుపత్రిలో 9 సంవత్సరాల కృష్ణ అనే బాలునికి ఓ పాజిటీవ్ ప్లేట్లెట్స్ అవసరమయ్యాయి. లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రంజాన్‌ను సంప్రదించగా స్పందించిన ఆయన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి మారుతిహరిప్రసాద్ చేత ప్లేట్లెట్స్ దానం చేయించారు. ఈ సందర్భంగా బాలుని కుటుంబసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలి

### -సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జగదీష్




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

గుంతకల్లు, నవంబర్ 22 పభాతవార్త

గత వైకాపా ప్రభుత్వ హయాంలో సౌరవిద్యుత్ ఒప్పందాల్లో జరిగిన అవినీతిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడుతూ 3 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలులో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. అందుకు బాద్యులైన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని అరెస్ట్ చేసి జైలుకు పంపాలన్నారు. అధిక ధరలకు సౌర విద్యుత్ కొనేలా రాష్ట్రంలోని కీలక వ్యక్తులకు వందల కోట్లు లంచాలు ఇచ్చారని అమెరికా దర్యాప్తు సంస్థ (ఎఫ్‌బిఐ) నివేదికలో పేర్కొందన్నారు. గుజరాత్ రాష్ట్రంలో యూనిట్ 1.98 పైసలకు కొనుగోలు చేస్తే రాష్ట్రంలోని గత పాలకులు 2.49 పైసలకు కొనుగోలు చేశారని విమర్శించారు. గతంలో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు గోవిందు, మహేష్, ఎస్ఎండి గౌస్, రాముదాయల్, రామాంజినేయులుయాదవ్, గోపినాథ్, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డులో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

గుత్తి, నవంబర్ 22 ప్రభాతవార్త



పత్తికొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని మార్కెట్‌యార్డు ప్రాంగణంలో శుక్రవారం రైతుల సౌకర్యార్థం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డు కార్యదర్శి బాలాజీరావు మాట్లాడుతూ క్వింటాల్ పత్తి ధర 7,471 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ భరత్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో టిడిపి కార్యకర్త మృతి



ఆర్థికసాయం అందచేస్తున్న దృశ్యం

అమరాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని వలస గ్రామానికి చెందిన రంగనాథ్ అనే టిడిపి కార్యకర్త అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు మృతుని కుటుంబాన్ని టిడిపి మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, ఎంపిటిసి శ్వేతనగేష్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, తదితరులు పరామర్శించి కుటుంబసభ్యులను ప్రగాఢసానుభూతి తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు దహన సంస్కారాల కోసం 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందచేశారు. మృతుడు టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకున్నందున అతనికి దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం అందచేసినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విరపసముద్రం మంజునాథ్, నిరంజన్, డీలర్ రాధాకృష్ణ, రామ్మూర్తి, నాగరాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయం ముందు ఆటో డ్రైవర్ల ధర్నా



తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు

పావగడ, నవంబర్ 22 ప్రభాతవార్త

పావగడ పట్టణంలో శుక్రవారం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయం వరకు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆటో డ్రైవర్ల యూనియన్ తుంకూర్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్ మదకరి మాట్లాడుతూ.. ఆటోడ్రైవర్లు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశ్వారు. విద్యార్థి వేతనాలను మంజూరు చేయాలన్నారు. ఇంతవరకు కార్మిక శాఖ నుంచి ఆటో డ్రైవర్లకు ఎటువంటి సదుపాయాలు కల్పించలేదని ప్రమాదంలో మరణిస్తే 5 లక్షల రూపాయల వరకు పరిహ్వారం వస్తుందని కానీ కార్మిక శాఖ ఇంత వరకు ఆటో డ్రైవర్లను నమోదు చేసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కార్మిక దినోత్సవ కార్యక్రమానికి ఆటో ఐవర్లను పిలవాలని డిమాండ్ చేశారు. తాలూకా పాలన అధికారులు నిర్వహించే ప్రతి కార్యక్రమంలోనూ ఆటో డ్రైవర్లకు ప్రాతినిధ్యం కలి ్పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బేకరీ నాగరాజు, బాషా, ఆటో సత్తి, ప్రకాష్, రవి, మంజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యసాయి జయంతి సందర్బంగా దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ

### -గ్రంథాలయంలో సిఐ శేఖర్ చేతుల మీదుగా అందజేత



దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, నవంబర్ 22 పభాతవార్త

గోరంట్ల పట్టణంలోని గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భగవాన్ శ్రీసత్యసాయిబాబా జయంతి వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ



సిఐని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

కార్యక్రమాలకు గోరంట్ల సిఐ శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రంథాలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో బాబా జయంతిని పురస్కరించుకుని కమిటీ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన దుప్పట్లను సిఐ శేఖర్ చేతుల మీదుగా 99 మంది దివ్యాంగులకు ఉచితంగా అందచేశారు. అనంతరం కమిటీ సభ్యులు సిఐ శేఖర్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రమేష్‌నాయక్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బైసాని శ్రీనివాస్‌గుప్తా, అన్నపూర్ణ ఆదినారాయణ, టీచర్ జగదీష్, రమేష్‌గుప్తా, కృష్ణారెడ్డి, రాఘవేంద్రరెడ్డి, ఎలక్ట్రికల్ చంద్ర, సోమశేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ధీరజ్‌కు బెస్ట్ యూనివర్సిటీ బెస్ట్ ప్రశంసలు



ధీరజ్‌ను అభినందిస్తున్న యూనివర్సిటీ టీం

గోరంట్ల, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని బెస్ట్ యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెండ్‌షిప్ డే కార్యక్రమంలో పలు రకాల యాప్‌ల రూపకర్త 8వ తరగతి విద్యార్థి ధీరజ్‌కు యూనివర్సిటీ విసి అభినందనలు కురిపించారు. ప్రత్యేక ఆహ్వానం మేరకు కార్యక్రమాలకు వెళ్లిన ధీరజ్‌ను రిజిస్ట్రార్ జయప్రకాష్ సైతం అభినందించారు.

## విఆర్‌ఏల జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోరంట్ల వినోద్



జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన విఆర్ఎ వినోద్


గోరంట్ల, నవంబర్ 22 ప్రభాతవార్త

గ్రామ రెవెన్యూసహాయకుల జిల్లా నూతన కమిటీలో గోరంట్లకు చెందిన విఆర్ఏ వినోద్‌కుమార్‌ను సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారు. శుక్రవారం జిల్లా కమిటీ ఎన్నిక కార్యక్రమాల్లో భాగంగా నియామకాలు జరిగినట్లు వినోద్‌కుమార్ తెలిపారు. తన ఎంపికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీ సభ్యులకు వినోద్‌కుమార్ ధన్యవాదాలు తెలియచేశారు.

## హెచ్ఎల్‌సీకి జనవరి 31, ఎల్లెల్సీకి మార్చి 31వ తేదీ వరకు నీరు

### - తుంగభద్ర నీరావరి ఐసీసీ సభ తీర్మానం

బళ్లారి, నవంబర్22, ప్రభాతవార్త;



తుంగభద్ర హెచ్ఎల్‌సీ కాలువ (ఫైల్)

తుంగభద్ర జలాశయానికి సంబంధించి నీటి లభ్యతను పరిగణించి ఆయకట్టు పరిధిలోని భూములకు సాగునీటితో పాటు తాగునీరు సరఫరా చేసేందుకు వీలుగా బెంగళూరులో జరిగిన తుంగభద్ర నీరావరి సలహాసమితి(ఐసీసీ) సభ జరుగగా, హెచ్ఎల్‌సీకి జనవరి 31వ తేదీ వరకు, ఎల్లెల్సీకి మార్చి 31వ తేదీ వరకు నీరు విడుదల చేయడం జరుగుతుందని సమితి అధ్యక్షులు, కన్నడ-సంస్కృతిశాఖ మంత్రి శివరాజ్ తంగడిగి తెలిపారు. తుంగభద్ర ఎడమ ముఖ్య కాలువకు 2 వేల క్యూసెక్కుల వరకు నీరు వదలడం జరుగుతుంది, జనవరి 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 3,800 క్యూసెక్కులు, ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు 3,800 క్యూసెక్కులు, మార్చి 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు 3,800 క్యూసెక్కుల ప్రకారం నీరు వదలడం జరుగుతుందన్నారు. అలాగే తాగునీటికి ఏప్రిల్ 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు 1650 క్యూసెక్కుల ప్రకారం నీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. తుంగభద్ర హెచ్ఎల్‌సీకి డిసెంబర్ 1వ తేదీ నుంచి డిశంబర్ 10వ తేదీ వరకు నీరు నిలిపి, డిశంబర్ 11వ తేదీ నుంచి 31వ తేదీ వరకు అనంతరం జనవరి 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నీరు నిలిపి 800 క్యూసెక్కుల మేరకు నీరు వదలడం జరుగుతుందన్నారు. తుంగభద్ర ఎల్లెల్సీ కాలువకు డిసెంబర్ 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 400 క్యూసెక్కుల ప్రకారం, 16 నుంచి 31వ తేదీ వరకు 600 క్యూసెక్కుల మేరకు, జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు 650 క్యూసెక్కులు, మార్చి 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. అలాగే రాయబసవన్న కాలువకు డిసెంబర్ 10వ తేదీ నుంచి జనవరి 10వ తేదీ వరకు, జనవరి 11వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు నీటి సరఫరా చేస్తామన్నారు. రైతులకు రెండో పంటకు నీరు వదలడం జరుగుతుందని, ఈసారి తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లో అధికంగా ఉండడంతోపాటు డ్యాం నిండుగా ఉండడంతో రైతులకు రబీ పంటకు నీరు విడుదల చేస్తున్నామన్నారు.

## అపరిశుభ్రత నడుమ అంగన్‌వాడి కేంద్రం

### -చుట్టూ పేరుకపోయిన చెత్తాచెదారం

### -దుర్గంధం బారిన చిన్నారులు



అపరిశుభ్రత నడుమ అంగన్‌వాడి కేంద్రం వున్న దృశ్యం

విడపనకల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త

అంగన్‌వాడి కేంద్రాల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవాల్సిన చిన్నారులు దుర్గంధం మధ్య గడపాల్సి వస్తోంది. మండల కేంద్రంలోని స్థానిక సుంకులమ్మ దేవాలయం సమీపంలోని అంగన్‌వాడి కేంద్రం-3 వద్ద చుట్టూ అపరిశుభ్రత నెలకొంది. అంగన్‌వాడి కేంద్రం పక్కనే వున్న స్థలంలో చెత్తాచెదారం నిండిపోవడంతో పాటు ముళ్లపొదలు పెరిగి పందులకు నిలయంగా మారింది. పందులు విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తున్నాయి. అంగన్‌వాడి కేంద్రంలోని చిన్నారులు దుర్వాసనను భరిస్తూ చదుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ పక్కన వున్న ఇళ్ల నుండి మురుగునీరు అంగన్‌వాడి కేంద్రం ముందు నుండి వెళుతుండడంతో అక్కడికి నీరు చేరి నిల్వ వుండడం వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో మరోపక్క సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం వుంది. టైఫాయిడ్, మలేరియా వంటి రోగాలు వ్యాప్తి చెంది చిన్నారులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం వుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,. ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు సంబంధిత పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు ఆరోగ్యంగా వుండాలంటే అంగన్‌వాడి కేంద్రం చుట్టూ పరిశుభ్రత పాటించడం అత్యవరం. అందుకు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రబీ సీజన్‌లో పంటల బీమా చేయించుకోండి

### -మండల వ్యవసాయాధికారి పెన్నయ్య

విడపనకల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త



మండల వ్యవసాయాధికారి పెన్నయ్య

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రబీ సీజన్‌లో పంటలకు ప్రతి ఒక్క రైతు గడువులోపు బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి పెన్నయ్య శుక్రవారం తెలిపారు. రైతులు పంటల బీమా చేయించుకోవాంటే సమీపంలోని కామన్ సర్వీస్ సెంబర్‌లో రబీ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్‌లో లాగిన్ అయి నమోదు చేసుకోవాలన్నారు. బీమా చేసుకోవడానికి ఆధార్‌కార్డు, పొలం పాసుపుస్తకం జిరాక్స్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ రైతు సేవా కేంద్రం నుండి క్రాప్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్, ఫోన్ నెంబర్, కౌలు రైతులు కూడా ఈ యోజనకు అర్హులన్నారు. వరి, మొక్కజొన్న, జొన్న, శనగ, పెసర, మినుము, వేరుశనగ పంటలకు బీమా చేయించుకోవచ్చన్నారు. వరి పంటకు డిసెంబర్ 31లోపు, మిగిలిన పంటలకు డిసెంబర్ 15లోపు బీమా చేయించుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. రైతులు మరింత సమాచారం కొరకు సమీపంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చని ఆయన తెలియచేశారు.

## లింగ వివక్ష నిర్మూలన కోసం విద్యార్థినిలకు అవగాహన సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విడపనకల్లు, నవంబర్ 22 ప్రభాతవార్త

లింగ వివక్షను నిర్మూలించడం లింగ నిష్పత్తి బ్యాల వివాహాలు వంటి సమస్యలపై విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం మళాపురం గ్రామంలో విద్యార్థినిలకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పిసిపిఎస్‌డి చట్టం, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం, కౌమారదశ గర్భాల వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ మాట్లాడుతూ సమావేశంలో స్త్రీ పురుష నిష్పత్తిలో గణనీయమైన తేడా వుందని దీనికి ప్రధాన కారణం మగ పిల్లవాడే వారసుడు అనే అపోహలు అని తెలిపారు. పిసిపిఎన్‌డిటి చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలకు చేయడం నేరమన్నారు. ఆడబిడ్డను వారసురాలుగా స్వీకరించాలని విద్యార్థినిలను ప్రోత్సహించారు. డాక్టర్ పుష్ప మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేసుకోవడం వల్ల మాత శిశు మరణాలు అధికంగా సంభవిస్తాయని ఆడపిల్లలు బాగా చదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డెంటర్ డాక్టర్ హరిప్రియ, సిహెచ్ఒ ప్రమీలమ్మ, సూపర్‌వైజర్ చిన్నకంబయ్య, హెల్త్ అసిస్టెంట్ నూర్, హెల్త్ ప్రొవైడర్ శారద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగనకల్ పంచాయతీ అధ్యక్షురాలిగా మారెక్క

బళ్లారి, నవంబర్22, ప్రభాతవార్త;

తాలూకాలోని సంగనకల్ గ్రామ పంచాయతీకి ఇన్‌చార్జి అధ్యక్షురాలిగా బి.మారెక్క శుక్రవారంనాడు అధికార బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం గ్రామ అధ్యక్షులుగా ఉన్న డి.హెచ్.ప్రమీల స్వచ్ఛందంగా రాజీనామా చేయడంతో సదరు స్థానానికి ఇన్‌చార్జి అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా ఉన్న బి.మారెక్కను నియమిస్తూ తాలూకా పంచాయతీ కార్యనిర్వాహక అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సంగనకల్ గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి అధ్యక్షులుగా బి.మారెక్క శుక్రవారం అధికార బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంలో గ్రామ పంచాయతీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, రైతులు, పంచాయతీ సిబ్బంది మారెక్కకు అభినందనలు తెలిపారు.

06ATP27_06ATP27.qxd 22-11-2024 PM 10:44 Page 1



# ప్రభుత్వం పేదల కోసం ఉచిత ఇసుకను అందజేస్తోంది..

**- కొందరు స్వార్ధ పరులు కర్ణాటక ప్రాంతాలకు తరలిస్తున్న వైనం..**
**- డంపులు చేసి ఇసుకను తోలుతున్నారు**

**అగళి, నవంబర్ 22 ప్రభాతవార్త**

ప్రభుత్వం పేదలపై భారం పడకూడదనే ఉద్దేశ్యంతో ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టింది. దీనిని అదునుగా చేసుకున్న స్వార్థ పరులు పేదల పేరు చెప్పి దోచుకుంటున్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 7 కిలోమీటర్ల విస్తీర్ణంలో సువర్ణముఖి నది ఉంది. ఎగువ ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షానికి సంవృద్ధిగా ఏరులో ఇసుక చేరింది. అటు చేరిందో లేదో తడువుగా కొందరు స్వార్థపరులు పేదల పేర్లు చెప్పి యదేచ్చగా ఇసుకను డంపులు చేస్తున్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి, మరుగుదొడ్ల నిర్మాణానికి ఒకటి రెండు ట్రాక్టర్లు అయితే సరిపోతుంది. కానీ పేదల పేర్లుచెప్పి సువర్ణముఖి ఏరు వద్ద ఇసుకను పోగుచేసి కర్ణాటక ప్రాంతాలకుతరలిస్తున్నారు. ఇసుకను సువర్ణ ముఖి ఏరులో మైన్స్ అండ్ జియాలజీ శాఖ వారు గుర్తించినా రిచ్‌లోనే ఇసుకను తవ్వాలి, అవి ఏవీ లేకుండా రీచ్‌ల గుర్తింపు లేదు, ఇండెంట్లు అసలే లేవు, అడిగేవారే లేరు, ఇష్టాను సారంఘా ఏరులోని ఇసుకను తవ్వి డంపులు చేసి ఇతర ప్రాంతాలకు తోలి సొమ్ము చేసుకుంటున్నారనిమండల వ్యాప్తంగా విమర్శిస్తున్నారు. ఇంకా పేదలకు ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేయలేదు, విరివిగా సిమెంట్ రోడ్లను మంజూరు చేసింది, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు ఇసుక అవసరం ఉంది. ఇవేవీకాకుండా అప్పుడే సువర్ణముఖి నిదిలో ఇసుకను స్వార్థపరులు మాయంచేశారు. ఒకటో అరోఇళ్లను మరుగు దొడ్లను సొంత ఖర్చులతో నిర్మించుకుంటున్నారు. అదే నెపంతో ఇసుకను పేదలకు తోలుతున్నామని అంతా కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుంది కానీ దానికి ఒక పద్ధతి ఉండాలి. ఎవరికి ఇసుక అవసరం ఉంది ఇండెంట్లు తీసుకుని అవసరమైన వారికి ఇండెంట్లను తీసుకుని ఉచితంగా ఇసుకను ఇవ్వాలి కానీ అవేవీ లేకుండా ఇష్టాను సారం సువర్ణముఖి నదిలో ఉన్న ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. కావున సంబంధిత అధికారులు, పోలీసులు, మైన్స్ అండ్ జియాలజీ శాఖ వారు, రెవెన్యూ శాఖ వారు కమిటీగా ఏర్పడి అవసరమున్న పేదలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలి కానీ పది ఇరవై మంది ఇసుక వ్యాపారుల కోసం సువర్ణముఖి నదిలో ఉన్న ఇసుకను ఎత్తుకెళ్తున్నారు. ఈ సువర్ణముఖి నదిలో ఇసుక ఖాళీ అయితే వందలాది బోర్లు నీళ్లలేక ఎండిపోవడంతోపాటు చేతికి వచ్చిన వక్క, కొబ్బరి, సపోట, దానిమ్మ, మామిడి పంటలుకూడా భూ గర్భ జలాలు అడుగంటి ఎండిపోయే ఆస్కారం ఉంది. గత 30 ఏళ్లలో ఇలా వేలాది బోర్లు, బావులు ఇసుకను ఖాళీ చేయడం మూలంగా ఎండిపోవడంతోపాటు వేలాది కొబ్బరి, వక్క చెట్లు సైతం ఎండిపోయాయి, అవి పునరావృతం కాకుండా అవసరమైన మేరకు పేదలకు ఒక క్రమ మద్దతిలో ఇసుకను ఇస్తే ఎలాంటి సమస్యలు ఉండవని మండల ప్రజలు అంటున్నారు. ఆ దిశగా అధికారులు ఆలోచనచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# రైలు కింద పడి యువకుడు మృతి

**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త**


రైలు కింద పడి మృతి చెందిన యువకుడు

చెన్నేకొత్తపల్లి మండలం ఎన్‌ఎస్ గేట్ సమీపాన శుక్రవారం ఉదయం ఒక యువకుడు రైలు కింద పడి మృతి చెందిన ఘటన ద్యామాసుపల్లి సమీపాన చేసుకుంది. హిందూపురం రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు శుక్రవారం ఉదయం సమయంలో రామగిరి మండలం పోలేపల్లి గ్రామస్తుడైనటువంటి చాకలి, కిష్టప్ప కుమారుడు, చాకలి మురళీ(32) కియా కంపెనీ డ్రైవర్ అని అతను త్రాగుడుకు బానిసై భార్యతో గొడవపడి ఇంటి నుంచి వచ్చి క్షణికావేశంలో మానసికంగా ఆందోళన చెంది జీవితంపై విరక్తి చెంది దామాజుపల్లి గ్రామం సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని రైల్వే పోలీసులు తెలిపారు. కియా, లోకో పైలెట్ ఇచ్చిన సమాచారం మేరకు హిందూపురం రైల్వే పోలీసు వారు కేసు నమోదు చేసుకుని నేర స్థలానికి వచ్చి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య అంబిక, చిన్న కూతురు, కొడుకు ఉన్నారు. వీళ్ల వారి కులవృత్తి చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు.

# ఎన్ఎస్ గేట్, పిహెచ్‌సిలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు

**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త**


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రవినాయక్

మండల పరిధిలోని ఎన్‌ఎస్ గేట్, ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో గర్భవతులకు, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దాదాపు 27 మంది గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షలకు హాజరయ్యారు. వైద్య పరీక్షల అనంతరం డాక్టర్ గర్భిణీ స్త్రీలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ గోవిందమ్మ, సూపర్‌వైజర్ వెంకటనారాయణ, రామలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు, ల్యాబ్ టెక్నిషియన్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# సబ్సిడి విత్తన కాయల కోసం దరఖాస్తు చేసుకోండి

**అగళి, నవంబర్ 22 ప్రభాతవార్త**

రబి సీజన్‌లో బోరు బావుల కింద వేరుశనగ సాగు చేయడానికి రైతులు రబి సీజన్‌లో వేరుశనగ విత్తనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఓ శేఖర్‌నాయక్ తెలిపారు. ప్రభుత్వం వేరుశనక్కాయలను 40 శాతం సబ్సిడితో అందజేస్తుందని తెలిపారు. ఇవి కె-6 రకం విత్తన కాయలని, రైతు సేవా కేంద్రంలో సంబందిత ఉద్యోగులను అడిగి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 30 కెజిల వేరుశనగ విత్తన కాయలకు రూ.1728 చెల్లించాలని, మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రెండు రోజులు పాటు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం-ఎమ్మార్వో నీలకంఠారెడ్డి

**కొత్తచెరువు నవంబర్ 22 ప్రభాతవార్త**


తాసిల్దార్ నీలకంఠారెడ్డి

ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండలంలో 15 పంచాయతీలకు చెందిన బూత్ లెవెల్ ఆఫీసర్స్ ( బి ఎల్వోస్) కి 23 వ తేదీ శనివారం, 24వ తేదీ ఆదివారం రెండు రోజులు పాటు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ నీలకంఠారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు బూత్ స్థాయి అధికారులు (బిఎల్వోలు) అందరూ శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉండాలన్నారు క్లెయిమ్స్ నుంచి ఫారం ..6, (ఓటర్ నమోదు.) ఫారం 7 (ఓటర్ తొలగింపు) మరియు ఫారం 8( సవరణ/మార్పు) కొరకు దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించాలని ఓటర్ నమోదు అధికారి, తాసిల్దార్ నీలకంఠారెడ్డి బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బి ఎల్ ఓ )కి తెలిపారు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# టిడిపి నాయకుల దాడులను అరికట్టండి

**- ఎస్పీకి ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుం**

**పుట్టపర్తి టౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త**


ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట

పుట్టపర్తి నియోజకవర్గం లో టిడిపి నాయకులు, వైసిపి నాయకుల పై దాడులకు పాల్పడుతున్నారని వాటికి అడ్డుకట్ట వేయాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీకి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శుక్రవారం ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆమెకు వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైఎస్ఆర్సిపి నాయకులు పై దాడులు కొనసాగుతున్నాయని, పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు , మండలంలో ఈ సంఘటనలు అత్యధికంగా నమోదయాయని మహిళలని కూడా చూడకుండా వారిపై దాడులు చేస్తున్నారని, నియోజకవర్గ వ్యాప్తంగా దాడులు జరుగుతున్నట్లు ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఎస్పీ వెంటనే విచారణ చేపట్టి అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోపలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చండి

**బత్తలపల్లి, నవంబర్22 ప్రభాతవార్త**

ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లి నుండి తాడిమర్రి, నార్పల,అనంతపురం ముదిగుబ్బ,ధర్మవరం తదితర మండలాలకు వివిధ మార్గాలలో ఆటోలు నడిపే డ్రైవర్లు ప్రయాణికులను కెపాసిటీకి మించి ఆటోలలో ఎక్కించుకొని ప్రయాణించరాదని సూచించారు. ముఖ్యంగా ఆటోలలో లౌడ్ స్పీకర్లు ఉపయోగించకుండా సెల్‌ఫోన్లో మాట్లాడకుండా వాహనాలను నడపాలని సూచించారు.వాహనాలకు సంబంధించిన రికార్డులు లైసెన్సులను డ్రైవర్లు కలిగి ఉండాలన్నారు.కూడలిలో ప్రయాణికులు,వాహనాలకు అంతరాయం కలిగించకుండా క్రమ పద్ధతిలో ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్లాలని సూచించారు.ట్రాఫిక్కు అంతరాయం కలిగించినా క్రమ పద్ధతిలో వాహనాలు నిలపకపోయినా భారీగా జరిమానా విధిస్తానని హెచ్చరించారు.మీ మీద ఆధారపడిన కుటుంబాలను గుర్తుంచుకొని ప్రమాదాలకు అవకాశం ఇవ్వకుండా ఆటోలను నడపాలని సూచించారు.ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓంకారేశ్వరుని ఆలయంలో 25న సహస్ర లింగార్చన

**బత్తలపల్లి,నవంబర్ 22 ప్రభాతవార్త**

కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా ఈనెల 25న కార్తీక మాసం చివరి సోమవారం ఓంకారేశ్వరుని ఆలయంలో సహస్ర లింగార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త కోటి సూర్యప్రకాష్ బాబు, జెడ్పిటిసి కోటి సుధా దంపతులు పేర్కొన్నారు.శుక్రవా రం వారు శివాలయంలో మాట్లాడుతూ సహస్రలింగార్చన కార్యక్రమంలో భాగంగా ఒకేసారి వెయ్యి శివలింగాలను అభిషేకించడం, అర్చించడం జరుగుతుందన్నారు. ఈ మహాద్భుత కార్యక్రమాన్ని తిలకించడానికి ప్రజలు భక్తులకు ఉచితంగా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొని పాపనాశనం,పుణ్యప్రాప్తి పొందాలని కోరారు.భక్తాదులు ఆలయ అభివృద్ధికి, నిత్యపూజలకు విరాళం ఇవ్వదలచిన వారు ఆలయ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఫోన్: 99856 04546,విరాళాలు పంపవలసిన అకౌంట్ నంబర్ బ్యాంక్ ఆఫ్ బరోడా అకౌంట్ నంబర్ 58910200000135కు పంపవచ్చునన్నారు.కార్తీకమాసం సందర్భంగా బత్తలపల్లిలో వెలసిన మహోజ్వల మహిమాన్వితమాత,లలిత త్రిపుర సుందరీదేవి, శ్రీ ఓంకారేశ్వరస్వామిని, కార్తికేయుడు శ్రీవల్లి దేవసేన సమేతసుబ్రహ్మణ్యస్వామిని దర్శించి తరించి స్వామివారి కృప,కటాక్షములు పొందాలని ప్రజలకు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# కిశోర బాలికలకు జీవన నైపుణ్యాలపై అవగాహన -పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ

**కొత్తచెరువు. నవంబర్ 22 ప్రభాతవార్త**


కిషోర్ బాలికల వికాసం శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో సువర్ణ

కిషోర బాలికలు వారి జీవితంలో ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం చక్కటి విద్యతో పాటు జీవన నైపుణ్యాలను అవగాహన చేసుకోవాలని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు .. కిషోర్ వికాసం పై రెండోరోజు శిక్షణా కార్యక్రమం .. సామాజిక అంశాల పైన అవగాహన రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కిషోర బాలికల వికాసం పై రెండవ రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ


శిక్షణ కార్యక్రమానికి హాజరైన వివిధ శాఖల అధికారులు

కార్యక్రమానికి వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ వి చ్చేశార శిక్షణ తరగతులు కార్యక్రమం ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మొదటిరోజు రోజున 16 మండలాలకి శిక్షణ ఇవ్వగ మిగిలిన 16 మండలాల 8 డిపార్ట్మెంట్ల మండల స్థాయి అధికారులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికల పాఠశాల దశలో ఎదుర్కొనే వివిధ సమస్యలు ఇబ్బందులను ఉపాధ్యాయులు వాటిని నివృత్తి చేయాలి ఈ కార్యక్రమాన్ని విన్నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల పట్ల ఎలా ప్రవర్తించాలి ఎలా ప్రవర్తించకూడదు, అనేది కూడా చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కిషోర్ వికాసంలో బాలల పైన లైంగిక దాడులు కావచ్చు, బాల్యవివాహాలు కావచ్చు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి కావచ్చు, విద్య యొక్క ఆవశ్యకత ప్రాముఖ్యత గురించి వివరించారు ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. సత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పిడి సుధా వరలక్ష్మి మాట్లాడుతూ కిషోర్ వికాసం జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు దీన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖకు మాత్రమే కాదు వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్ శాఖ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ మొదలగు డిపార్ట్మెంట్ల కలయికతో నిర్వహించాలన్నారు ఈ శిక్షణ కార్యక్రమం పూర్తయిన తర్వాత ఇలాంటి కార్యక్రమాలను ప్రతి మండలం లోనూ మండల స్థాయిలో శిక్షణ తీసుకున్న అధికారులందరూ గ్రామస్థాయిలో కిషోర్ వికాసం పై అవగాహన కల్పించాలి ఈ కార్యక్రమంలో డిస్టిక్ రిసోర్స్ సభ్యులు మహేష్, డి సి పి ఓ, ప్రొటెక్షన్ ఆఫీసర్లు మురళీధర్ నాగలక్ష్మి ,డాక్టర్ నరేష్ కుమార్, ఈవో ఆర్ డి నజీమా ,సిడిపిఓలు శాంతా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అణా పైసలతో సహా రికవరీ చేసి అక్రమార్కులపై చర్యలు

**-జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా**
**-మండలంలో ఉపాధి పనులపై సిబ్బందితో సమీక్షా సమావేశం**

**ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త**

వార్త ప్రభావం


సమీక్ష నిర్వహిస్తున్న డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా

ఉపాధిహామీ పథకం పనుల్లో జరిగిన నిధుల దుర్వినియోగంపై పక్షం రోజుల్లో రికవరీలు చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా తెలిపారు. ఉరవకొండ మండలంలో గతనెలలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఉపాధి అక్రమాలపై రికవరీకు ఆదేశించిన మొత్తంలో ఇప్పటికి వరకు ఎవ్వరి నుండి కూడా డబ్బు రికవరీచేసి బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడాని ్న ప్రశ్నిస్తు 'వార్త'లో శుక్రవారం "ఒక్క పైసా రికవరీ చేస్తే ఒట్టు..!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో ఆయన స్పందించారు. ఉదయాన్నే ఉరవకొండకు చేరుకున్న పీడీ స్థానిక అధికారులు సిబ్బందితో కలిసి పట్టణంలో ఉపాధిహామీ నిధులతో జరుగుతున్న వివిధ పనులను పరిశీలించి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా పీడీ సలీంబాషా ప్రభాతవార్తతో మాట్లాడుతూ సమాజిక తనిఖీలో రికవరీకు ఆదేశించిన మొత్తంపై కలెక్టర్‌కు నివేదిక సమర్పించలేదని వెంటనే సమర్పించి కలెక్టర్ ఆదేశాలతో బాధ్యులకు నోటీసులు జారీచేసి ఆర్ఆర్ యాక్ట్ కింద ఎస్ఆర్‌డీఎస్ నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజా వేదికలో ఆదేశించి మొత్తాన్ని అణాపైసలతో సహా రికవరీ చేయడమే కాకుండా అక్రమాలకు పాల్పడిన వారిపై కూడా తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఎవరినీ వదిలిపెట్టమన్నారు. బూదగవి గ్రామంలో చేయని పనులు చేసినట్లు ఎంబుక్కుల్లో రికార్డుచేసి బోగస్ కూలీల పేర్లతో లక్షలాది రూపాయలు దిగమింగారని ఈ విషయం క్షేత్రస్థాయిలో అధికారుల పర్యటనలో బట్టబయలు కూడా అయిందని మూడు నెలలు కావస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించగా తప్పకుండా సదరు వివరాలు తెప్పించుకొని తగిన చర్యలు తీసుకుంటామని పీడీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏపీడీ శైలజ, ఎంపీడీఓ రవిప్రసాద్, ఉపాధి హామీ ఏపీఓ విమల తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాలు అందజేత -ఇన్చార్జ్ ఎంపీడీవో నటరాజ్

**కొత్తచెరువు నవంబర్ 22 ప్రభాతవార్త**


ఫీల్డ్ అసిస్టెంట్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ఇన్చార్జ్ ఎంపీడీవో నటరాజ్ సల్లక్క శ్రీనివాసులు తదితరులు

జాతీయ ఉపాధి హామీ పథకం లో ఉపాధి కూలీల గా పని చేస్తున్న సీనియర్ మేట్ల కు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఇన్చార్జ్ ఎంపీడీవో నటరాజ్ విందావ్రం పార్లమెంటు అధికార ప్రతినిధి సల్లక్క గారి శ్రీనివాసులు ఏపీవో నాగిరెడ్డి టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు పాల్గొన్నారు మండలంలో మొత్తం15 మంది నూతన ఫీల్డ్ అసిస్టెంట్లును నియమించి వారికి నియమక పత్రాలు అందజేయడం జరిగిందని ఇన్చార్జ్ ఎంపీడీవో నటరాజ్ నటరాజ్ తెలిపారు మండల పరిధిలో లింగారెడ్డిపల్లి ,తిరుమల దేవరపల్లి ,పోతల కుంట, ఇరుగంపల్లి జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియామక పత్రాలు అందజేయగా మిగతా 11 మందిని నూతన ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించినట్లు ఆయన తెలిపారు. ఫీల్డ్అసిస్టెంట్లు ఒక సంవత్సరంలో 7500 మాండేట్స్ తగ్గకుండా కూలీలకు ఉపాధి కల్పించాలన్నారు ఇచ్చిన టార్గెట్ పూర్తి కాకపోతే తిరిగి మెట్లుగా వెళ్లవలసి ఉంటుందన్నారు. గతంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లకు 2024. నవంబర్ 20తేదివరకు వారికిరావాల్సిన బకాయిలు చెల్లించడం జరిగిందన్నారు నవంబర్ 21 నుంచి నూతనంగా నియమితులైన ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు చెల్లించబడతాయని ఏపీఓ నాగిరెడ్డి తెలిపారు

# కర్నూలుకు హైకోర్టు బెంచ్ మంజూరు చేయడం చారిత్రాత్మక విజయం

**- టిడిపి జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ**

**మడకశిర నవంబర్ 22 ప్రభాతవార్త:**


లాయర్ గుండుమల రాధాకృష్ణ

ఎన్నో ఏళ్ల తర్వాత రాయలసీమ వాసులు మరియు న్యాయవాదుల కల అయినటువంటి హైకోర్టు ను కర్నూలు యందు ఏర్పాటు కు శాసన సభ యందు తీర్మానం చేసిన మన గౌరవ ముఖ్యమంత్రి నారచంద్రబాబు నాయుడు కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మరియు ఎన్డీఏ ప్రభుత్వానికి శ్రీ సత్య సాయి జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గుండుమల రాధాకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు. మడకశిరకు పరిశ్రమను మంజూరు చేసినందులకు మన ముఖ్య మంత్రి చంద్రబాబుకు అందుకు కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు ఎంఎస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికు మడకశిర నియోజకవర్గ న్యాయవాదుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# యథేచ్ఛగా ఇసుక తరలింపు అడ్డుకున్న గ్రామస్తులు, అధికారులకు ఫిర్యాదు.

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త :**


ట్రాక్టర్లను అడ్డగిస్తున్న గ్రామస్తులు.

పుట్టపర్తి మండల పరిధిలోని కొట్లపల్లి నిడిమామిడి పరిసర ప్రాంతాల్లో వంగ పేరు నది నుండి యథేఛగా ఇసుక తరలిస్తుండగా గ్రామస్తుల అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేశారు. వంగ పేరు నది నుండి ప్రతిరోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నారని దానివలన నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న బోర్లు బావులు ఎండిపోయే ప్రమాదం ఉందని వాటిని అడ్డుకోవాలని కొట్లపల్లి, గ్రామానికి చెందిన ఆదినారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు బాబు సాబ్, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి, శుక్రవారం పుట్టపర్తి తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామస్తులే కాక ఇతర గ్రామాల ట్రాక్టర్లు తో ఇసుకను తరలిస్తున్నారని ఇలా ఇసుకను తరలిస్తే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతారని వారు తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన తాసిల్దార్ రెవెన్యూ అధికారులను గ్రామానికి పంపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మండలానికి 1,000 చొప్పున సోక్ పిట్స్ మంజూరు

**- జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా - గురుకులం, డిగ్రీ కళాశాలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ పరిశీలన**

**ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త**


సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ను పరిశీలిస్తున్న డ్వామా పీడీ సలీంబాషా తదితరులు

మండలానికి 1,000 చొప్పున వ్యక్తిగ సోక్ పిట్స్‌ను మంజూరు చేయడం జరిగిందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్ సలీంబాషా తెలిపారు. శుక్రవారం ఆయన ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంతోపాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధిహామీ నిధులతో చేపట్టిన రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్‌ను పరిశీలించారు. ఈ సందర్బంగా పీడీ సలీంబాషా విలేఖరులతో మాట్లాడుతూ రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ఏర్పాటుతో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు, గురుకులాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 203 రూఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకోగా 180 పూర్తి చేయడం జరిగిందన్నారు. ఉరవకొండ మండలంలో 14 స్ట్రక్చర్స్ నిర్మాణం జరుగుతుండగా మరో 6 మంజూరు చేశామన్నారు. నిర్మాణాలు పూర్తి అయిన తరువాత నేషనల్ వాటర్ అవార్డుకు ప్రతిపాదనలు పంపనున్నామని తెలిపారు. పట్టణ, గ్రామాల్లో కమ్యూనిటీ సోక్ పిట్స్‌ను డ్రైనేజీల చివర్లో ఏర్పాటు చేస్తున్నామని దీని మూలంగా మురికినీరు మొత్తం ఒకచోట చేరి గ్రామాలు శుభ్రంగా ఉంటాయన్నారు. మురికినీరు పారేందుకు అవకాశంలేనిచోట వ్యక్తిగత సోక్ పిట్స్‌ను మంజూరు చేస్తున్నామన్నారు. జిల్లాలో మండలానికి 1,000 చొప్పున వ్యక్తిగత సోక్ పిట్స్‌ను మంజూరు చేశామన్నారు. జిల్లాలో 317 కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 286 మంజూరు చేశామని వివరించారు. కాగా బాలికల గురుకుల పాఠశాలకు ఉపాధిహామీ నిధులతో రోడ్డు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ జ్ఞానప్రసూన పీడీకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శైలజ ఎంపీడీఓ రవిప్రసాద్, ఈసీ శ్యామ్‌కుమార్, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ ఖలంధర్, ఏపీడీ అసిస్టెంట్ సుధాకర్, టీఏలు వంద్రప్ప, రవి, సూరి, ఆదినారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు-ఇద్దరికి తీవ్ర గాయాలు

**-కోనాపురంవద్ద 42వ నంబర్ జాతీయ రహదారిలో ఘటన**

**ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త**


రోడ్డు ప్రమాదంలో గాయపడిన సుధాకర్, రాజమ్మ

మండల పరిధిలోని కోనాపురం గ్రామం వద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమిద్యాల గ్రామానికి చెందిన సుధాకర్, రాజమ్మ తీవ్రంగా గాయపడ్డారు. ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరుగగా పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...ఆమిద్యాల గ్రామానికి చెందిన సుధాకర్, రాజమ్మలు కోనాపురంగ్రామంనుండి ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి వెళ్లడానికి జాతీయ రహదారిపైకి వస్తుండగా కర్నాటక రాష్ట్ర బళ్లారి వైపు నుండి అనంతపురానికి వెళుతున్నకారు ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంతోపాటు ఎగిరిపడిన వారిరువురికి తీవ్ర గాయలయ్యాయి. ఈప్రమాదంలో కారులోప్రయాణిస్తున్న ఒక వ్యక్తి కూడా గాయపడినట్లు తెలుస్తోంది. విషయం తెలియగానే హైవే అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించింది. కాగా కారు గోవా నుండి అనంతపురానికి వెళుతున్నట్లు సమాచారం. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# బీచ్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**-బూదగవి జెడ్పీ హైస్కూలలో జరిగిన జిల్లాస్థాయి పోటీలు**

**ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త**


బీచ్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైె విద్యార్థులతో ఉపాధ్యాయులు, పీడీలు

బీచ్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారు. మండల పరిధిలోని బూదగవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు, ఎంపిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఇందులో అండర్-14 బాలికల విభాగంలో సి.లావణ్య, ఎస్.లలిత (బూదగవి జెడ్పీహెచ్ఎస్), బాలుర విభాగంలో బి.ఈశ్వర్, వై.శశికుమార్ (ఏటకల్లు జెడ్పీహెచ్ఎస్), అండర్-17 బాలికల విభాగంలో సి.శిల్ప (హంపాపురం జెడ్పీహెచ్ఎస్), జి.అలేఖ్య (ఏటకల్లు జెడ్పీహెచ్ఎస్), బాలుర విభాగంలో సి.వినయ్, బి.భరత్ (బూదగవి జెడ్పీహెచ్ఎస్) విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. వీరు ఈనెల 27వ తేదీన బాపట్లలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం నల్లప్ప, నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్లు ప్రవీణ్, సిరాజుద్దీన్, ముస్తాఫా, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు..అపార్ అప్డేషన్‌కు 2025 మార్చి 25 వరకు గడువు

**ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త**


సిబ్బందితో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

అపార్ అప్డేషన్‌కు 2025 మార్చి 25 వరకు గడువు ఉందని విద్యార్థులెవరూ ఆందోళన గురికావద్దని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని శుక్రవారం సాయంత్రం తహశీల్దార్ తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్కడే ఉన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్బంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో నాలుగు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ప్రస్తుతం జూనియర్ కళాశాలలో సెంటర్ మాత్రమే నడుస్తోందని త్వరలోనే మరో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప ఉన్నారు.

# వినికిడి సమస్య ఉన్నవారికి ఉచితంగా వైద్య శిభిరం

**- ధర్మవరం ప్రజల కోసం ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ఏర్పాటు**

ధర్మవరం, నవంబర్ 22 ప్రభాతవార్త



మంత్రి సత్యకుమార్ యాదవ్

వినికిడి సమస్య ఉన్న ధర్మవరం నియోజకవర్గ ప్రజల కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయించారు. సంస్కృతి సేవా సమితి, దీన్‌దయాల్ శ్రవణ ఫౌండేషన్ వారు నవంబర్ 25వ తేది సోమవారం పోతుకుంట రోడ్డులోని నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వినికిడి పరీక్షలు, వినికిడి చికిత్సలు, మిషన్లు కొరకు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కావున ధర్మవరం నియోజకవర్గ ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయ సిబ్బంది కోరారు. మరిన్ని వివరాల కోసం ధర్మవరం నియోజకవర్గం ప్రజల దగ్గరలో ఉన్న ఎఎన్ఎంలు, ఆశా వర్కర్స్‌ని సంప్రదించాలని తెలిపారు.

# బిజెపి బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**- కార్యకర్తలకు భాజాపా నాయకులకు సూచన**

ధర్మవరం రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరిష్‌బాబు

భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరిష్‌బాబు అన్నారు. బిజెపి సంఘటన పర్వ్ సమావేశం శుక్రవారం పట్టణంలోని మారుతి రాఘవేంద్ర కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ధర్మవరం పట్టణం, రూరల్ మండల నాయకులు కార్యకర్తలు మాజరయ్యారు. ఈ సమావేశానికి ధర్మవరం పట్టణం, రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిజెపి సంస్థాగత ఎన్నికలలో భాగంగా పోలింగ్‌బూత్ స్థాయి నుంచి అఖిల భారత స్థాయి వరకు సంస్థాగత మార్పులు ఉంటాయన్నారు. ధర్మవరం అసెంబ్లీలో ఉన్న ప్రతి పోలింగ్ బూత్ కమిటీ పూర్తి చేయాలి అన్నారు. బూత్ స్థాయిలో పటిష్టంగా ఉన్నప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని అన్నారు. పోలింగ్‌బూత్‌లు పూర్తి అయిన వెంటనే మండల కమిటీలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ధర్మవరం అభివృద్దికి మంత్రి సత్యకుమార్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సత్యకుమార్ నాయకత్వంలో ధర్మవరం అన్ని విధాలుగా అభివృద్ది చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబేలేసు, జింకా, చంద్రశేఖర్, చంద్ర, ధర్మవరం పట్టణ ఆర్‌ఓ గోపాల్‌రెడ్డి, గుండా పుల్లయ్య, భక్తవత్సల, డోలా రాజారెడ్డి, జింకా రామాంజినేయులు, గిర్రాజు నరేష్, రవీంద్రరెడ్డి, శ్యాంరావు, లోకేష్, శంకర, చంద్రశేఖర్, నాగభూషణ, మల్లికార్జున, రాధమ్మ, మహాలక్ష్మి, నాగమణి, కొండమీదరాయుడు, మహేష్, పల్లా నవీన్, శారదమ్మ, మంజుళ, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాలను పెంచి అపార్ కష్టాలను దూరం చేయండి

**- తహాశీల్దార్‌కు విన్నవించిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు**

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త



తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మండలంలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి అపార్ అప్డేషన్ కోసం విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు విన్నవించారు. శుక్రవారం సాయంత్రం తహాశీల్దార్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించగా ఆయన్ను కలిసిన టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు బి.రాజశేఖర్ ఈ మేరకు వినతిపత్రం అందించారు. మండలంలో ప్రస్తుతం ఒకేఒక్క ఆధార్ కేంద్రం నడుస్తుండటంతో పేర్లు, ఇంటి పేర్లు, పుట్టిన తేదీల చేర్పులు, మార్పులకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ స్థానిక నాయకులు ఆసీఫ్, కార్తికేయ, పల్లవి, చరిత, సంజన తదితరులు పాల్గొన్నారు.

# రాకెట్ల తండాలో సికెల్ సెల్ అనీమియా సర్వే

**- ఇంటింటికీ వెళ్లి రక్త పరీక్షలు నిర్వహించిన ఆరోగ్య సిబ్బంది**

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త



సికెల్ సెల్ అనిమియా సర్వేను పరిశీలిస్తున్న రాకెట్ల పీహెచ్‌సీ సిబ్బంది

మండల పరిధిలోని రాకెట్ల తండా గ్రామంలో శుక్రవారం సికెల్ సెల్ అనీమియా సర్వే కొనసాగింది. రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సర్వేలో ఏఎన్ఎం పద్మావతి, ఎంఎల్‌హెచ్‌పీ/సీహెచ్‌ఓలు భవాని, భారతి, నాగసురేఖ, హెల్పింగ్ బృందం 40 సంవత్సరాల ప్రజలందరికీ రక్త పరీక్షలు నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో తొలుత నిర్వహిస్తున్న ఈ సర్వేలో రక్త సంబంధ, వంశపారంపర్యంగా సక్రమించే రుగ్మతలను గుర్తించడానికి సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. సర్వేను సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్ శేఖర్ పర్యవేక్షించారు.

# దుర్గాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త



పట్టణంలోని దుర్గాభవాని ఆలయంలో స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం కార్తీక సప్తమి శుక్రవారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. ప్రాతఃకాలంలో అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు పూజలు, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి దీక్ష చేపట్టిన మాలదారులకు పట్టణానికి చెందిన నందిని, భవాని రాత్రి అన్నప్రసాద (బిక్ష) వితరణ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు, మాలదారులు అమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించగా ఆలయ కమిటీ వారికి తీర్థ ప్రసాదాలు అందించింది.

# ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన టీడీపీ నాయకులు

**- తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు శుభాకాంక్షలు**

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి టీడీపీ నాయకులు

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను శుక్రవారం ఆయన స్వగ్రామం పెద్ద కౌకుంట్లకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రిస్వామి, వేమన్న మర్యాదపూర్వకంగా కలిసారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రిను కలిసి పుష్పగుచ్చం అందించి తొలిసారి జన రంజకమైన బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రి పయ్యావుల కేశవ్‌కు వివిధ విషయాలను తెలియజేశారు.

# ఉరవకొండ బైపాస్ రోడ్డులో ఎల్‌ఈడీ లైట్ల వెలుగులు..!

**- దాదాపు మూడేళ్ల తరువాత లైట్లు ఏర్పాటు**

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త



బైపాస్ జాతీయ రహదారిలో ఎల్‌ఈడీ విద్యుత్ దీపాలు వెలుగుతున్న దృశ్యం

పట్టణ బైపాస్ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో ఎట్టకేలకు ఎల్‌ఈడీ విద్యుత్ దీపాలు వెలిగాయి. దాదాపు మూడేళ్ళుగా లైట్లు వెలుగకపోవడంతో బైపాస్‌లో చిమ్మచీకట్లతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఈక్రమంలో గురువారం హైవే అధికారులు పాడైన లైట్ల స్థానంలో రాములమ్మ గుడి ప్రాంతం నుండి రాయంపల్లి రోడ్డులోని మార్కెట్ యార్డు చెక్‌పోస్టు వరకు కొత్త లైట్లు ఏర్పాటు చేయడంతో బైపాస్ రోడ్డు కొత్త శోభను సంతరించుకుంది. ప్రతిరోజూ లైట్లు వెలిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రూపానాయక్ తండాను సందర్శించిన కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు

**- గిరిజన సంప్రదాయాలు, అలవాట్లను తెలుసుకున్న విద్యార్థులు**

ఉరవకొండ, నవంబర్ 22 ప్రభాతవార్త



గిరిజన సంప్రదాయ దుస్తులను పరిశీలిస్తున్న కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు

వజ్రకరూరు మండల పరిధిలోని రూపానాయక్ తండాను గుంతకల్లులోని కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. బంజారాల అలవాట్లు, సంప్రదాయాలు, వస్త్రాలు, జీవనశైలిను తెలుసుకోవడానికి గాను విద్యార్థులు గ్రామానికి చేరుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని బంజారాల ఆరాధ్య దైవాలు సేవాలాల్ మహారాజ్, సామాసంగ్ మహరాజ్, గురునానక్ ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా బంజారా నేత ఎస్.కె.సుబ్రమణ్యం నాయక్ విద్యార్థులకు గిరిజనులు ఆచరిస్తున్న సింధూ నాగరికత, ఆంగ్లేయులపై పోరాడిన వీరుల గురించి వివరించి, నిర్భంద వెట్టిచాకిరి వ్యవస్థ నుండి విముక్తి కల్పించిన బంజారా భూక్యబాణానాయక్ వాడిన తల్వార్‌లను విద్యార్థులకు చూపించారు. గిరిజన గ్రామాల్లో నంగారా ప్రత్యేకత, మహిళల సంప్రదాయ దుస్తులు, నృత్యాలు గూర్చి అవగాహన కల్పించారు. విద్యార్థులు స్థానిక ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి గిరిజన విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.



విద్యార్థులకు గిరిజన జీవన విధానాలను వివరిస్తున్న బంజారా నేత సుబ్రమణ్యం నాయక్

# కదిలించిన బాలిక దైన్యం కరుణించిన ఖాకీ హృదయం

**- ఆకలి తీర్చి.. అయినవాళ్ల దరికి చేర్చి...**

**- అభాగ్యురాలిని ఆదుకున్న పుట్టపర్తి అర్బన్ సీఐ సునీత**

పుట్టపర్తి, నవంబర్ 22( ప్రభాతవార్త):



అభాగ్యురాలిని ఆటోలో సొంత ఊరికి పంపిస్తున్న సిఐ సునీత

అన్నార్తులు, అనాథలుండని.. ఆ నవయుగమదెంత దూరం? ఓ కవి జాలి ప్రశ్నకు తన వంతుగా ఓ అభాగ్యురాలికి సేవ లందించి మానవీయ సమాధానం చెప్పారు... పుట్టపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీత. భగవాన్ శ్రీ సత్యసాయి 99వ జయంత్యుత్సవ శుభవేళ... పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద శుక్రవారం నడి రోడ్డుపై దిక్కు మొక్కులేని ఓ దీనురాలు కనిపించింది. వందలాది మంది అక్కడ ఉన్నా ఎవ్వరూ ఆమెను పట్టించుకోలేదు. ఇంతలో విధి నిర్వహణలో భాగంగా బాబా సేవా మార్గంలో నడుస్తున్న పుట్టపర్తి అర్బన్ సీఐ ఎ.సునీత అక్కడికి వచ్చారు.బాలిక దైన్యస్థితి ఆఖాకీ హృదయాన్ని కదిలించింది. వెంటనే... పోలీసు వాహనం దిగి.. నేరుగా ఆ బాలిక దగ్గరికి చేరుకుంది. అమ్మాయి అక్కున చేర్చుకుంది. తాను ధరించిన స్వెటర్ బాలికకు కప్పింది. అప్పటికప్పుడే కొత్త బట్టలు తెప్పించి ఇచ్చింది. మహిళా కానిస్టేబుల్ శ్యామల చేతుల మీదుగా ఆమెకి బట్టలు తొడిగించింది. ,జుట్టు కట్ చేయించి, ఉదయం టిఫిన్ తినిపించి బాలికను సొంతూరికి పంపింది. ఈ ఆత్మీయ దృశ్యం ప్రేమ సాయి సత్య సాయి సేవా భావానికి ప్రతిరూపంగా నిలిచింది. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు, బాబా భక్తులతో పాటు ఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు షామీర్, జావిద్, చాందు తదితరులు ప్రశంసించారు.

# నేడు కరికెర,కొంకల్లు చెరువు వేలంపాట

గుడిబండ నవంబరు 22 ప్రభాతవార్త:

మండలపరిధిలోని కరికెర,కొంకల్లు గ్రామాల్లోని చెరువులోచేపల పెంపకానికి నేడు శనివారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శులు దాదా ఖలందర్, హరీష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం సర్పంచ్ లు గౌరమ్మ, కవితా ఓబన్న, ఈఓఆర్డి నాగరాజునాయక్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్నవారు ప్రభుత్వం నిర్ణయించిన ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చని, వేలంపాటలో పాల్గొనేవారు పంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని,పంచాయతీ షరతులకు లోబడి వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# లేపాక్షి పిహెచ్‌సిలో గర్భవతులకు ఆలయచైర్మన్ అన్నదానంన

లేపాక్షి, నవంబర్ 22 ప్రభాతవార్త



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు వీరభద్రాలయం కమిటీ చైర్మన్ రామానందన్ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హాజరైన గర్భవతులకు వైద్యాధికారి డాక్టర్ వెంకటచిరంజీవి వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు అందచేశారు. అనంతరం లేపాక్షి వీరభద్రాలయం కమిటీ చైర్మన్ రామానందన్ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఓ సుబ్రమణ్యం, సిహెచ్‌ఓ సీతామహాలక్ష్మి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీదుర్గాదేవికి ప్రత్యేక పూజలు

లేపాక్షి, నవంబర్ 22 ప్రభాతవార్త



శిల్పకళారామంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన శ్రీదుర్గాదేవికి కార్తీకమాసం మూడవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు దుర్గాదేవి, వీరభద్రస్వామి, పాపనాశేశ్వరస్వామి, రఘునాథస్వాములకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామివార్లను అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా దుర్గాదేవికి అర్చకులు కుంకుమార్చనలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతి నిలయంలో అలరించిన నాటిక ప్రదర్శన

పుట్టపర్తి రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త :



నాటికలోని సన్నివేశం

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శుక్రవారం సాయంత్రం సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ విద్యార్థులు తత్వమసి అను నాటికను ప్రదర్శించారు. ఈ నాటికలో విద్యార్థులు నేటి ఆధునిక జీవితంలో దైవ దైవ చింతన అవసరమని తెలిపే విధంగా ఈ యొక్క నాటిక ప్రదర్శించబడింది. స్వచ్ఛమైన స్నేహాన్ని శ్రీకృష్ణ కుచేల, దుర్గుణాలను చదివించే విధంగా నేటి చేయవలసిన కార్యక్రమాలను వివరిస్తే ఈ యొక్క నాటిక నిర్వహించారు. ట్రస్ట్ వర్గాలు విద్యార్థులకు నూతన వస్త్రాలను బహుకరించారు. సాయి విద్యార్థుల భజన ఆలపించి మంగళ హారతి తో కార్యక్రమం ముగిసింది. సాయి భక్తులతో పాటు సేవాదళ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సత్య సాయి మహాసమాధికి నమస్కరిస్తున్న విద్యార్థులు.

# విద్యార్థులు చదువుతోపాటు మార్కెటింగ్ రంగంలో రాణించాలి

**- కనగానపల్లి హై స్కూల్ హెచ్ఎం అబ్బాస్**

కనగానపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఒకేషనల్ ట్రైనర్ గవ్వల మల్లికార్జున

9, 10 చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు మార్కెటింగ్ రంగంలో కూడా రాణించవచ్చని కనగానపల్లి హై స్కూల్ హెచ్ఎం అబ్బాస్ విద్యార్థులకు తెలిపారు. మండలంలోని తగరకుంట సూపర్ మార్కెట్ నందు శుక్రవారం హెచ్ఎం అబ్బాస్ తో కలిసి ఒకేషనల్ ట్రైనర్ గవ్వల మల్లికార్జున విద్యార్థులకు సూపర్ మార్కెట్లో స్టాల్స్ సందర్శించారు. అనంతరం మార్కెటింగ్ ఎలా చేయాలనె మెలకువలను విద్యార్థులకు వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన న్యాయవాదులు

గుత్తి, నవంబర్ 22 ప్రభాతవార్త



న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్న దృశ్యం

రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం పట్ల గుత్తి బార్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. స్థానిక కార్యాలయం ఎదుట సంఘం అధ్యక్షులు రామశర్మ, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ కర్నూల్‌లో హెచ్‌ఆర్‌సి, లోకాయుక్త కోర్టులను కొనసాగింపు పట్ల వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, న్యాయవాదులు మనోహర్‌బాబు, మహమ్మద్‌రసూల్, చలపతి, సుబ్రమణ్యం, కాలప్ప, ఫకృబాష, ఓబులేసు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి భక్తులకు ఉచితంగా అన్నదానం

**- అయ్యప్ప భక్తులకు గురుస్వామి సూచన**

ధర్మవరం రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని చెరువుకట్ట మార్గంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి భజన మందిరంలో అయ్యప్ప మాల ధారణ భక్తాదులకు ఈ నెల 22వ తేది నుంచి జనవరి 5వ తేది వరకు ప్రతిరోజు మధ్యాహ్నం ఉచిత భోజన పంపిణీని నిర్వహిస్తున్నట్లు గురుస్వామి విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ.. ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు భోజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అయ్యప్ప మాల ధారణ వేసిన ప్రతి భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు తెలిపారు.

# సత్యసాయి డివిజన్‌కు సభ్యత్వ రుసుము చెల్లింపు

తాడిమర్రి, నవంబర్ 22 ప్రభాతవార్త



సభ్యత్వ రుసుమును చెల్లిస్తున్న పాత్రికేయులు

సత్యసాయి జిల్లా ధర్మవరం రెవెన్యూ డివిజన్ ఏపియు డబ్ల్యూజే సభ్యత్వ రుసుము నమోదు కార్యక్రమం శుక్రవారం తాడిమర్రిలో జరిగింది. ఈ సందర్భంగా ధర్మవరం నుంచి వచ్చిన మోహన్, రాము తదితరులు తాడిమర్రి మండలంలోని 7 మంది విలేకర్లతో సభ్యత్వ రుసాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా ఏపియుడబ్ల్యూజే సభ్యత్వ కార్యక్రమం తాడిమర్రి తర్వాత ముదిగుబ్బలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విలేకర్లకు ఎటువంటి అవసరం వచ్చినా జిల్లా కమిటీ అధ్యక్షులు వార్త పుల్లయ్యకు తెలపాలని కోరారు.

# పాఠశాల శానిటేషన్ వర్కర్స్ సమస్యలపై 25న కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా

ధర్మవరం, నవంబర్ 22 ప్రభాతవార్త





మాట్లాడుతున్న జెవి రమణ, టి.ఆయుబ్‌ఖాన్

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని ఈనెల 25వ తేదిన పుట్టపర్తి కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగు ధర్నాను జయప్రదం చేయాలని శుక్రవారం స్థానిక సిఐటియు ఆఫీస్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెవి రమణ, టి.ఆయుబ్‌ఖాన్ మండల కన్వీనర్, కో కన్వీనర్ మాట్లాడుతూ.. ఈ నెల 25న పుట్టపర్తి కలెక్టరేట్ ఆఫీస్ వద్ద రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వారి సమస్యలు పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారని ముఖ్యంగా శానిటేషన్ వర్కర్స్‌కు నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఏర్పాటు చేయాలని, 50 మంది విద్యార్థులకు ఒక ఆయాను కేటాయించాలని, ప్రభుత్వ సంస్థలలో అతి తక్కువ వేతనం 6వేల రూపాయలతో పని చేస్తున్నారని, చాలా తక్కువ వేతనంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని, ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతుండటంతో వారికి వస్తున్న చాలీచాలని వేతనంతో అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్క వర్కర్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ శానిటేషన్ వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శిలు, ఐ.లక్ష్మిదేవి, కె.నాగమణి పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఉచిత గర్భకోశ చికిత్స శిభిరం

తాడిమర్రి, నవంబర్ 22 ప్రభాతవార్త



పశువైద్య శిభిరం దృశ్యం

పేయి దూడల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భ ధారణ చేయు పథకం ప్రచారం నిమిత్తం శుక్రవారం మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భ కోశ చికిత్స శిభిరంలో విదేశీ జాతులనే కాక స్వదేశీ జాతులైన గిర్రు, సాహివాల్, తర్పార్క్ వంటి కావాల్సిన బిడలను ఎంపిక చేసుకునే అవకాశం ఉండటం, పుట్టేది పేయి దూడే కనుక ఈనినప్పుడు ఆవుకి క ష్టం లేకుండా ఈనడం, పుట్టే పేయి దూడ చూడు విధిస్తే 20 శాతం అధిక పాలను ఇచ్చే శక్తిని కలిగి ఉంటాయని డిఎల్‌డిఎ జిల్లా కార్యనిర్వహక అధికారి డా.కెవి.సుధాకర్ పేర్కొన్నారు. జిల్లా పశుఘనాభివృద్ది అధికారి సుధాకర్ మాట్లాడుతూ. గ్రామంలో అత్యధిక పాడి కొరకు పేయిదూడలు మాత్రమే పొందే ఆదునిక సాంకేతిక విప్లవంగా ఈ పథకం ఉంటుందని, ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో పూర్తిగా ఎదకురాని 28 పశువులకు ఆయన పరీక్షలు నిర్వహించారు. నట్టల నివారణకు 35 వాటికి మందులను తాగించారు. 25 సాధారణ కేసులకు వైద్య సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి పశువైద్యాధికారి డా.స్వర్ణలత, తాడిమర్రి ఎహెచ్ఎస్, జిఎంఎస్ అధికారులు, జిఎంఎస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్.. - ఎక్సైజ్ అధికారులు

కొత్తచెరువు నవంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిదిలో శుక్రవారం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేయబడిందని సబ్ ఇన్స్పెక్టర్ బి ఉమా మనోహ రా జు తెలిపారు అక్రమ మద్యం కేసులో ఉన్న వారి పై ప్రొహి బిషన్ మరియు ఎక్సైజ్ ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పుట్టపర్తి ఇన్స్పెక్టర్ నాగరాజు పుట్టపర్తి మండలంలో, మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద 129 తీవిళీ కింద 02 వ్యక్తిలను బైండ్ ఓవర్ చేయడమైనది అరెస్ట్ అయిన వ్యక్తులు వివరాలు ది. గంగుల య్య వెంగల మ్మ చెరువు . ్ర లక్ష్మీనారాయణ అమ గొండపాళ్యం చెందినవారు ఈ కార్యక్రమం నందు ఇన్స్పెక్టర్ నాగరాజు , సబ్ఇన్స్పెక్టర్ తీ. ఉమా మ నోహర్ రాజు మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్.. ఎక్సైజ్ అధికారులు అక్రమ మద్యం కేసులో నిందితులను అరెస్టు చేసి హాజరు పరిచిన దృశ్యం

# రబీ విత్తన వేరుశనగ పంపిణీ ప్రారంభం

అమరాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త



వేరుశనగ విత్తనకాయలు పంపిణీచేస్తున్న దృశ్యం

అమరాపురం మండలానికి రబీ కింద వచ్చిన వేరుశనగ విత్తన కాయల పంపిణీని శుక్రవారం మండల వ్యవసాయాధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో మండల టిడిపి కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, పార్లమెంట్ తెలుగు ఉపాధ్యక్షులు రఘు, తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండలానికి 350 క్వింటాల్ విత్తన వేరుశనగకాయలు వచ్చినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా వున్న రైతు సేవా కేంద్రాల ద్వారా వేరుశనగ పంటను బోరుబావుల కింద సాగు చేసుకునే రైతులు విత్తన వేరుశనగ కాయలను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు నూతన కాయలను అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెరికల్చర్ అసిస్టెంట్ మహాలక్ష్మి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు బంగారుపాలెం తిప్పేస్వామి, డీలర్ స్టూడియో హనుమంతు, మాజీ సర్పంచు శకునప్ప, రామ్మూర్తి, కెంకెర శివన్న, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు చన్నప్ప, ధనుంజయ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# గావస్కర్ ట్రోఫీతో.. సీనియర్ల కెరీర్ ఖతం!


రోహిత్ శర్మ


విరాట్ కోహ్లీ


అశ్విన్


జడేజా


గౌతం గంభీర్

## రోహిత్, కోహ్లీ, అశ్విన్, జడేజాకు పరీక్షే

### హెడ్ కోచ్ గంభీర్ పదవికీ ఎసరు

### ప్రమాదంలో టీమిండియా ఫ్యూచర్

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ 2024-25, ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం అయింది. ఈ టోర్నమెంట్‌లో తమ ఆధిపత్యాన్ని కొనసాగించడం భారత్ ఆటగాళ్ల బాధ్యత. అదే సమయంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు కూడా ఈ సిరీస్ ద్వారానే నిర్ణయించబడుతుంది. దీంతో పాటు ఈ సిరీస్‌లో కొంతమంది ఆటగాళ్లు, చివరకు టీమిండియా హెడ్ కోచ్ పదవి కూడా ప్రమాదంలో పడింది. తొలి రోజు శుక్రవారం జరిగిన మొదటి మ్యాచ్‌లో భారత్ జట్టు పేలవ ప్రదర్శన ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరడమే కాకుండా, భారత్ జట్టు పరువు, ప్రధానంగా ఐదురుగురు టీమిండియా సీనియర్ ప్లేయర్ల భవిష్యత్ గవాస్కర్ ట్రోఫీపైనే ఆధారపడి ఉన్నాయి. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విని, రవీంద్ర జడేజాల టెస్టు కెరీర్‌కు బోర్డర్ గావస్కర్ ట్రోఫీ విషమ పరీక్షలాంటిది. ఈ ఆటగాళ్లతో పాటు, హెచ్ కోచ్ గౌతం గంభీర్‌కు కూడా ఇది పెద్ద సిరీస్. అతను ఇప్పటికే చాలా విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ సిరీస్ తర్వాత గంభీర్ టెస్టు జట్టుకు కోచ్‌గా ఉంటాడా లేదా అనేది కూడా గావాస్కర్ ట్రోఫీ ద్వారా నిర్ణయించబడుతుందనేది ఇప్పటికే స్పష్టమైంది.

బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ-2015 నుండి టీమిండియా ఒక్కసారి కూడా ఓడిపోలేదు. గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో కంగారూ జట్టును వారి స్వదేశంలో ఓడించడంలో కూడా విజయం సాధించింది. కానీ ఈ సారి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. యువ ఆటగాళ్లతో అలరించిన టీమిండియా తాజాగా న్యూజిలాండ్‌తో 3-0తో క్లీన్ స్వీప్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోవడం అంత తేలికగా మర్చిపోవడం కష్టమే. ఇటువంటి పరిస్థితుల్లో టీమిండియాతో పాటు, భారత్‌కు ఈ సిరీస్‌లో గెలవడంతోనే పరువు ప్రతిష్టలు ముడిపడి ఉన్నాయి. ఇక ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో టీమిండియా వరుసగా మూడోసారి ఫైనల్‌కు చేరుకుంటుందా లేదా అనేది కూడా ఈ 5 టెస్టు మ్యాచ్‌ల ఫలితాలే తేల్చనున్నాయి. ఈ సిరీస్‌లో భారత్ 4-0 లేదా 5-0తో విజయం సాధిస్తే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో చోటు దక్కించుకోవడం ఖాయం. అయితే ఒక్క మ్యాచ్‌లోనైనా ఓడిపోతే ఇతర జట్లపై ఆధారపడాల్సి ఉంటుంది. ఒక వేళ భారత్ 4-1తో గెలిస్తే, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌తో కనీసం ఒక టెస్టు మ్యాచ్‌ను డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. లేదా దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో శ్రీలంక, పాకిస్థాన్‌లు డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. గావస్కర్ ట్రోఫీలో భారత్ 3-2 సిరీస్‌తో గెలిస్తే, ఇంగ్లండ్ తప్పనిసరిగా న్యూజిలాండ్‌తో ఒక టెస్టు గెలవాల్సి వస్తుంది. అంతేకాకుండా శ్రీలంక కనీసం ఒక టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఓడించాలి. దక్షిణాఫ్రికా, పాకిస్థాన్‌తో పాటు, శ్రీలంకతో ఆడిన 4 మ్యాచ్‌లలో రెండు ఓడిపోవాలి. ఇవన్నీ జరిగితేనే టీమిండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోగలదు. ఇది కాకుండా 2-2తో సమంచేస్తే ఇంగ్లండ్‌తో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో జరిగేటెస్టులో శ్రీలంకఓడిపోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా శ్రీలంకతో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఆస్ట్రేలియా ఓడిపోవాల్సి వస్తుంది. వీటన్నింటినీ ఎదుర్కోవాలంటే గావస్కర్‌ట్రోఫీని సాధించడం ఒక్కటే టీమిండియా భవిష్యత్‌కు మార్గమైంది.



# ఒలింపిక్స్ ఆతిథ్య రేసులో ఆగ్రా

**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్-2036 ఆతిధ్యానికి ఇప్పటికే ఆసక్తి వ్యక్తీకరణ బిడ్ దాఖలు చేసిన భారత్ అందు కోసం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మరో వైపు ఒలింపిక్స్ ఆతిధ్య నగరంగా ఇప్పటికే అహ్మదాబాద్ రేసులో ముందు నిలిచింది. అలాగే ముంబై పేరు కూడా తెరపైకి వచ్చింది. అయితే తాజాగా ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంతం ఆగ్రా ఆతిధ్య నగరంగా ఉండనుందనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందుకు దేశంలోని పలు ప్రధాన పర్యాటక కేంద్రాలకు సమీపంలో ఉండటం, ఢిల్లీ-ఆగ్రాల సమీపంలో విమానాశ్రయాలు ఉండటం, నిర్మాణానికి అవసరమైన భూమి అందుబాటులో ఉండటం, ఆగ్రా నగరం బిడ్డింగ్ రేసుకు మరింత విలువ తెస్తుందని భావించడంతో దీనికి ప్రాధాన్యతన ఏర్పడింది.

# 83 పరుగుల ఆధిక్యంలో భారత్



### గావస్కర్ ట్రోఫీ బ్యాటింగ్‌లో ఫెయిల్యూర్, బౌలింగ్‌లో సెక్సెస్

**న్యూఢిల్లీ:** టీమిండియాకు అత్యంత కీలకమైన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లో ఫెల్యూర్ అయినా బౌలింగ్‌లో రాణించడంతో ఆస్ట్రేలియాపై 83 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. గావస్కర్ ట్రోఫీలో భాగంగా 5 టెస్టుల్లో బాగంగా పెర్తులో శుక్రవారం తొలి రోజు జరిగిన మొదటి టెస్టులో పేసర్ల విజృంభణ కారణంగా పటిష్ట స్థితిలోనిలిచింది. టాస్‌గెలిచిన టిమిండియా తాత్కాలిక కెప్టెన్, ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే భారత్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోవడంలో వైఫల్యం చెందారు. ఇదే సమయంలో ఆస్ట్రేలియా పేసర్లు ఆది నుండే చెలరేగారు. మిచెల్ స్టార్క్ టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను డకౌట్ చేసి ఆసీస్‌కు శుభారంభం అందించాడు. అదే విధంగా క్రీజులో నిలదొక్కుకున్న మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ 26 పరుగుల వద్ద స్టార్క్ వెవిలియన్‌కు పంపాడు. అలాగే జోష్ హాజిల్‌వుడ్ వన్‌డౌన్ బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్‌ను ఒక్క పరుగు చేయకుండా ఔట్ చేసి ఖాతా తెరిచాడు. అంతేకాకుండా విరాట్ కోహ్లీని 5 పరుగుల వద్దే ఔట్ చేసి ఆ వికెట్‌ను కూడా దక్కించుకున్నాడు. అయితే రిషబ్ పంత్ 37 పరుగులు, నితీశ్‌రెడ్డి 41 పరుగులతో ఆస్ట్రేలియా పేసర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ భారత్ స్కోరును ఒక మోస్తరకు తీసుకెళ్లారు. మిగిలిన వారిలో ధ్రువ్ జురెల్ 11 పరుగులు, వాషింగ్టన్ సుందర్ 4 పరుగులు, హర్షిత్ రాణా 7 పరుగులు, కెప్టెన్ బుమ్రా 8 పరుగులు చేసి పేలవ ప్రదర్శన చేశారు. దీంతో భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగలకు ఆలౌట్ అయింది. తదుపరి తొలి ఇన్నింగ్స్ మొదలు పెట్టిన ఆస్ట్రేలియాకు బుమ్రా తొలి నుంచే చుక్కలు చూపించాడు. ఓపెనర్, అరంగేట్ర బ్యాటర్ నాథన్ మెక్‌స్వీనీ 10 పరుగుల వద్ద ఔట్ చేసి వికెట్ల వేట మొదలు పెట్టాడు. ఆ తర్వాత ఒకే ఓవర్లో ఒకనపరుగు కూడా చేయని స్టీవ్ స్మిత్, 8 పరుగులు చేసిన ఉస్మాన్ ఖవాజాలను ఔట్ చేసి సత్తా చాటాడు. ఈ క్రమంలో 19 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి ఆసీస్ కష్టాలో పడిన వేళ వన్ డౌన్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ పరుగులు చేయకపోయినా, వికెట్ పడకుండా జాగ్రత్త పడుతూ భారత్ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. మొత్తంగా 52 బంతులు ఎదుర్కొన కేవలం 2 పరుగులు చేసిన లబుషేన్‌ను సిరాజ్ ఔట్ చేశాడు. అంతకు ముందు మార్ష్ 6 పరుగలకు ఔట్ చేసి తన ఖాతాలో 2 వికెట్లు వేసుకున్నాడు. ఇక ట్రావిస్ హెడ్ 11 పరుగులకు హర్షిత్ రాణా బౌల్డ్ చేయగా, కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను 3 పరుగుల వద్ద బుమ్రా దక్కించుకున్నాడు.


సాత్విక్


సింధు


మాళవిక


అనుపమ

# చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్‌లో.... మిశ్రమ ఫలితాలు

### సింగిల్స్, డబుల్స్‌లో పలువురు నిష్క్రమణ


**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఆడుతున్న తొలి టోర్నమెంట్ చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ ప్లేయర్లు మిశ్రమ ఫలితాలు వస్తున్నాయి. మహిళ, మిక్స్‌డ్ విభాగంలో పలువురు క్రీడాకారులు ఓటమి పాలవడంతో వారి పోరాటం ముగిసింది. భారత్ స్టార్ పీవీ సింధు, రైజింగ్ స్టార్స్ మాళవిక బన్సోద్, అనుపమ ఉపాధ్యాయ్ ప్రిక్వార్టర్ ఫైనల్లోనే ఓటమిపాలయ్యారు. ప్రపంచ 19వ ర్యాంకర్ సింధు 16-21, 21-17, 21-23తో సింగపూర్‌కు చెందిన యె జియా మిన్ చేతిలో పరాజయం చవిచూసింది. ఇద్దరూ ప్రతీ పాయింట్‌కూ నువ్వానేనా అన్నట్లు పోరాడినా చివరకు జియా మిన్ కొట్టిన బాడీ స్మాష్‌కు సింధు జవాబివ్వలేకపోవడంతో ఆమె ఓటమి ఖరారైంది. ఇక ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్లో మాళవిక 9-21, 9-21తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపనిద చేతిలోను, అనుపమ 7-21, 14-21తో జపాన్‌కు చెందిన నత్సుకి నిదైరా చేతిలో ఓడిపోయారు. అలాగే మహిళల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 16-21, 11-21తో రెండో సీడ్ చైనాకు చెందిన లియు షెంగ్ షు-టాన్ నింగ్ జోడీ చేతిలో ఓడింది. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ప్రిక్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ చైనాకు చెందిన ఫెంగ్ యాన్ జె-హువాంగ్ డాంగ్ పింగ్ జోడీకి సిక్కిరెడ్డి-సుమిత్‌రెడ్డి జంట వాకోవర్ ఇచ్చింది. కాగా డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జంట డిఫెండింగ్ ఛాంపియన్ జోడీ ముందంజ వేసింది. పురుషుల డబుల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 9వ ర్యాంక్ జంట సాత్విక్-చిరాగ్ 21-19, 21-15తో ప్రపంచ 15వ ర్యాంక్ ద్వయం డెన్మార్క్‌కు చెందిన రెస్‌ముస్ జార్-ఫ్రెడెరిక్ సోగార్డ్‌పై గెలిచింది. తొలి గేమ్ చివర్లో సాత్విక్-చిరాగ్ పై చేయి సాధించారు. రెండో గేమ్‌లో స్కోరు 13-12 వద్ద భారత్ జంట వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గి 17-12తో ఆధిక్యంలోకి వెళ్లింది. అదే జోరులో రెండో గేమ్‌నూ సొంతం చేసుకుని విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్ నంబర్ వన్ లక్ష్య సేన్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. డెన్మార్క్‌కు చెందిన రస్‌ముస్ గెమ్కేతో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో లక్ష్య సేన్ 21-16, 21-18తో అలవోకగా గెలిచాడు. పలుమార్లు ఇద్దరి స్కోర్లు సమమయ్యాయి. అయితే కీలక దశలో లక్ష్య సేన్ పాయింట్లు గెలిచి విజయాన్ని ఖరారు చేసుకున్నాడు.

# ఐపిఎల్-2025 షెడ్యూల్ రిలీజ్

**న్యూఢిల్లీ:** అభిమానులను అలరింప చేసేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 సిద్ధమవుతోంది. ఈ నెల చివరి వారంలో ప్రారంభమయ్యే ఐపిఎల్ వేలానికి ముందే షెడ్యూల్ విడుదల చేయడం విశేషం. ఇదే కాకుండా మరో రెండు సీజన్లకు కూడా తేదీలను ఖరారు చేస్తూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహకులు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగం ఐపిఎల్-2025 సీజను మార్చి 14న ప్రారంభమై మే 25వ తేదీతో ముగియనుంది. అలాగే ఐపిఎల్-2026 సీజనుకు సంబంధించి అ ఏడాది మార్చి 15 నుండి మొదలై మే 31వ తేదీతో ముగుస్తుంది. ఇక ఐపిఎల్-2027 సీజనులో అ సంవత్సరం మార్చి 14న ప్రారంభమవుతుంది. ఈ సీజన్ మే 30వ తేదీతో ముగుస్తుంది. కాగా గతంలో ఐపిఎల్ షెడ్యూల్‌ను చివరి నిముషంలో విడుదల చేసే వారు. అయితే ఆ ఆనవాయితీకి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు స్వస్తి పలికింది. మెగా వేలానికి ముందే ఐపిఎల్ షెడ్యూల్‌ను మాత్రమే కాకుండా తదుపరి రెండు సీజన్ల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది.దీనిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు వివరణ ఇస్తూ ఇతర అంతర్జాతీయ షెడ్యూల్ టోర్నమెంట్లతో ఐపిఎల్ షెడ్యూల్ క్లాష్ కాకుండా ఇది తోడ్పడుతుందని స్పష్టం చేసింది. ఇక ఈ నెలలో జరగబోయే మెగా వేలానికి ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా అర్చర్ అందుబాటులో ఉంటాడని బిసిసిఐ తెలిపింది. అర్చర్ ఐపిఎల్-2025తో పాటు మిగిలిన రెండు సీజన్లకు కూడా అందుబాటులో ఉంటాడని వెల్లడించింది. మెగా వేలంలో అర్చర్ 575వ అటగాడిగా జాయిన్ అవుతాడు. అతనితో పాటు, మెగా వేలంలో అమెరికాకు చెందిన సౌరభ్ నేత్రావల్కర్, భారత్‌కు చెందిన హార్ధిక్ తమోర్ వేలంలో తమ పేర్లను రిజిస్టర్ చేసుకుని, 576, 577 నంబర్ అటగాళ్లుగా బరిలో ఉంటారు.

# ఇన్వెస్టర్లకు రూ.7 లక్షల కోట్ల లాభం

**ముంబై, నవంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు చాలా రోజుల తర్వాత కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. వరుస నష్టాలతో సూచీలు 5 నెలల కనిష్టానికి చేరిన వేళ, అనూహ్యంగా వచ్చిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు శుక్రవారం కళకళలాడాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీ లాభాల్లో ముగిసాయి. ఓ దశలో సెన్సెక్స్ 2వేల పాయింట్లకుపైగా లాభపడగా, నిఫ్టీ కూడా 550 పాయింట్లకుపైగా లాభపడింది. దాదాపు రూ.7 లక్షల కోట్లకుపైగా పెరిగి రూ.432లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 19,61.32 పాయింట్లు లాభపడి 79,117.11 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 557.35 పాయింట్లు పెరిగి 23,907.25 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభపడడం విశేషం. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టిసిఎస్, ఐటిసి, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.39 వద్ద కొనసాగింది. బంగారం మళ్లీ ఔన్సు 2700 డాలర్ల ఎగువన ట్రేడయింది. అమెరికాలో కేసు నమోదు నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు శుక్రవారం కోలుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు కారణంగా కొన్ని షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ గ్రీన్, అదానీ పవర్, అదానీ విల్మర్ స్టాక్స్ మాత్రం నష్టాల్లో ముగి సాయి. అమెరికాలో వెలువడిన నిరుద్యోగ డేటా కారణంగా శుక్రవారం ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది.



నవంబరు నెలలో ఉద్యోగాల్లో వృద్ధి మెరుగ్గా నమోదవడం దేశీయ ఐటి స్టాక్స్‌కు కలిసొచ్చింది. నిఫ్టీ సూచి దాదాపు 3 శాతం మేర లాభపడింది. రియాల్టీ సూచి 3 శాతం మేర పుంజుకుంది. గురువారం అమెరికా మార్కెట్లతో పాటు శుక్రవారం ఆసియా మార్కెట్లు కూడా పాజిటివ్‌గా ట్రేడవ్వడం మన మార్కెట్లు రాణించడానికి మరో ప్రధాన కారణం. ఆసియాలో హాంకాంగ్, షాంఘై మినహా మిగిలిన మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించొచ్చన్న అంచనాలు కూడా ప్రధాన భూమిక పోషించాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ రెండు రాష్ట్రాల్లోనూ ఎన్డీయే విజయం సాధించొచ్చని పేర్కొన్నాయి.

# తక్కువ ప్రీమియంతో జింకా లాజిస్టిక్స్ లిస్టింగ్


**ముంబై, నవంబరు 22:** జింకా లాజిస్టిక్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ షేర్లు నేడు దేశీయ స్టాక్ మార్కెట్లలో జాబితా అయిన సంగతి తెలిసిందే. అయితే లిస్టింగ్ రోజున పెట్టుబడిదారులు మంచి లిస్టింగ్ గెయిన్స్ పొందుతారని గ్రేమార్కెట్ ప్రీమియం చూసి అందరూ భావించారు. కానీ కథ పూర్తిగా అడ్డం తిరిగింది. కంపెనీ షేర్లు కేవలం 2.89శాతం ప్రీమియం రేటుతో మ్యూటెడ్ లిస్టింగ్ నమోదు చేయటంతో పెట్టుబడిదారులు పూర్తిగా నిరాశకు




గురయ్యారు.ఎన్ఎస్ఈలో కంపెనీషేర్లు ఒక్కోటి 2.89శాతం ప్రీమియంరేటురూ.280.90 వద్ద ఉండగా,బీఎస్ఈలో 2.2 శాతం ప్రీమియంధర రూ.279.05 వద్ద జాబితా అయ్యాయి. మెయిన్ కేటగిరీలో వచ్చిన కంపెనీ ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.1114.72 కోట్లను సమీకరించింది. ఇందులో రూ.550 కోట్లకు తాజా ఇష్యూ ఉండగా మిగిలిన మెత్తాన్ని కంపెనీ ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయానికి ఉంచింది. అలాగే ఉద్యోగుల కోసం రిజర్వు చేసిన షేర్లను ఒక్కోటి రూ.25 తగ్గింపు ధరకు అందుబాటులో ఉంచింది. కంపెనీ సాధారణ పెట్టుబడిదారుల కోసం ఐపీవోను నవంబర్ 13నుంచి 18వరకు అందుబాటులో ఉంచింది. అలాగే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.501 కోట్లను రైస్ జేసింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం షేరును రూ.18.57 చొప్పున కొనుగోలుచేశారు. ప్రస్తుతం ప్రీమియం ధరకు జాబితా కావటంతో 1370 శాతం లాభంగా పొందనున్నారు. అలాగే క్విక్‌రూట్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ 2015లో ఒక్కో షేరుకు రూ.52.04 చొప్పున షేర్లను కొనుగోలు చేసింది. లిస్టింగ్ సమయంలో 424 శాతం కంటే ఎక్కువ లాభం పొందినట్లు తేలింది. ఇదే క్రమంలో యాక్సెల్ ఇండియా కంపెనీ షేర్లను ఒక్కో షేరుకు రూ.62.71 చొప్పున కొనుగోలు చేసింది. లిస్టింగ్‌తో 335 శాతానికి పైగా లాభాన్ని అందుకున్నారు. ఐపీవో రిటైల్ కేటగిరీలో 1.70 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 2.72రెట్లు, 24 శాతం నాన్‌ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీలో సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఏప్రిల్ 2015లో స్థాపించబడిన జింకా లాజిస్టిక్స్ సొల్యూషన్ లిమిటెడ్ ట్రక్‌ఆపరేటర్ల కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్, బ్లాక్‌బక్ యాప్‌ను అందిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలోదేశంలోని 963,345 ట్రక్ ఆపరేటర్లు ప్లాట్‌ఫారమ్ ద్వారా తమ వ్యాపారాన్ని నిర్వహించారు.

# ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ఓవర్

**న్యూఢిల్లీ, నవంబరు 22:** ప్రభుత్వ రంగ సంస్థ ఎన్‌టిపిసి అనుబంధ ఎన్‌టిపిసి గ్రీన్ ఎనర్జీ ఐపీఓ పూర్తిగా సబ్‌స్క్రిప్షన్ అయ్యింది. చివరి రోజైన నేటితో సబ్‌స్క్రిప్షన్ గడువు ముగిసినందున మధ్యాహ్నానికే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం, మొత్తం రూ.10వేల కోట్ల ఐపీఓలో మధ్యాహ్నాం 12.30 గంటల సమయానికి అందుబాటులో ఉంచిన 56 కోట్ల షేర్లకుగానూ 68కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. మొత్తంగా 1.22రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. 16 లక్షల దరఖాస్తులు వచ్చాయి. క్యూబాబీ కోటా 1.02రెట్లు సబ్‌స్క్రైబ్ అవగా, ఎన్ఐఐ కోటా 48 శాతం మాత్రమే సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఇక రిటైల్ కేటగిరీలో అత్యధికంగా 2.98 రెట్లు బిడ్లు దాఖలయ్యాయి. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.3,960 కోట్లను కంపెనీ సమీకరించింది. పూర్తి తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూలో ధరల శ్రేణిని రూ.102రూ.108గా కంపెనీ నిర్ణయించింది. ఈఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను రుణాలు, ముందస్తు చెల్లింపులకు వినియోగించనున్నారు. మరికొంత మొత్తం సాధారణ అవసరాలకు వినియోగించబడిన కంపెనీ ప్రదర్శన.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.